# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
19-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 145

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## భాగ్యనగరంలో
# వన్ వే!

హెచ్ సిటీ ప్రాజెక్టు పనులు ప్రారంభం

సిగ్నల్ రహిత రవాణా వ్యవస్థ

లక్ష్యంగా రూ.1090 కోట్లతో ప్రాజెక్ట్

కేబీఆర్ పార్కు చుట్టూ ఆంక్షలు

రెండేళ్ల పాటు కష్టాలు పడాల్సిందే

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: కోర్సిటీని ఐటి కారిడార్ తో అనుసంధానించేందుకు హెచ్ సి టి ప్రాజెక్టు పనులు చేపడుతున్నారు. అత్యంత రద్దీ ప్రాంతమైన కేబీఆర్ పార్కు చుట్టూ వన్ వే ట్రాఫిక్ విధానాన్ని అమలులోకి తెచ్చారు. రెండేళ్ల పాటు సాగే ఈ భారీ నిర్మాణాల వల్ల నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగించే లక్షలాదిమంది వాహనదారులు తాత్కాలిక ట్రాఫిక్ కష్టాలు భరించక తప్పదు.




హైదరాబాద్ నగరంలో కొత్త ట్రాఫిక్ ఆంక్షలు. కేబీఆర్ పార్కు పరిసరాల్లో ప్రయాణించే వాహనదారులకు ట్రాఫిక్ సవాళ్లు ఎదురుకానున్నాయి. సిగ్నల్ రహిత రవాణా వ్యవస్థ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం హెచ్ సిటీ ప్రాజెక్టు పనులు చేపడుతోంది. దాదాపు రూ.1090 కోట్లతో చేపట్టనున్న పనులు రెండేళ్ల పాటు కొనసాగనున్నాయి. అందుకే ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి రానున్నాయి.

- మిగతా 3వ పేజీలో

## తెలంగాణ బిజెపికి
# షాక్!

జాతీయ కార్యవర్గాల్లో నేతలకు దక్కని చోటు

ఉన్న వారిని సైతం తొలగింపు

పార్టీలో అంతర్గత విభేదాలు కారణం



భారతీయ జనతా పార్టీ కార్యవర్గాల్లో తెలంగాణకు మొండి చేయి చూపడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. నూతన జాతీయ ఆఫీస్ బేరర్ల జాబితాలో తెలంగాణ రాష్ట్రానికి కనీస ప్రాతినిధ్యం లేకపోయింది. దీనిపై విస్తృత చర్చ సాగుతోంది. గత కమిటీలో జాతీయ ఉపాధ్యక్షురాలు గా ఉన్న మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణను తప్పించారు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మోర్చాల అధ్యక్షుల విభాగాల్లో రాష్ట్రం నుంచి ఏ ఒక్క నేతకు స్థానం దక్కకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది.

- మిగతా 2వ పేజీలో

## ఎమ్మెల్సీలుగా
# ఆ ఇద్దరూ!

### పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్య కు ఛాన్స్



మరోవైపు సాధారణ అంగన్వాడి సంఘ నేత రమాదేవికి సైతం


గవర్నర్ కోటా కింద చంద్రబాబు అనూహ్య ఎంపిక

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:

ఏపీలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీల ఎంపిక ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. గత నెల 28న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పండుల రవీంద్రబాబు, జాకీయా ఖానం పదవీ విరమణ చేశారు.

వారి స్థానంలో కొత్త వారి ఎంపిక జరగాల్సి ఉంది. కానీ వివిధ కారణాలతో జాప్యం జరుగుతూ వస్తోంది. అయితే ఎట్టకేలకు ఇద్దరు పేర్లను సీఎం చంద్రబాబు ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

- మిగతా 2వ పేజీలో




## 22 ఏతో
# చెలగాటం!

ఏరి కోరి కష్టాలను తెచ్చుకుంటున్న కాంగ్రెస్ సర్కార్

వేల ఎకరాల ప్రైవేటు భూములు ఆ జాబితాలోకి..

అధికారుల తప్పిదాలకు ప్రజలు మూల్యం

మేల్కొనుకుంటే వ్యతిరేకత ఖాయం

2లో

# కేంద్ర క్యాబినెట్ విస్తరణ!



బిజెపి జాతీయ కార్యవర్గ ప్రకటనతో జోరుగా ఊహాగానాలు

తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురికి కొత్తగా చోటు

ఏపీ నుంచి టీడీపీకి మరో మంత్రి పదవి

తెలంగాణలో ఇద్దరు సీనియర్లకు ఛాన్స్

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:

కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందా? అయితే ఎప్పుడు చేపడతారు? తెలుగు రాష్ట్రాల నుంచి ఛాన్స్ దక్కేది ఎవరికి? తీసివేతలు ఎవరివి? అనే బలమైన చర్చ నడుస్తోంది. బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తన నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. దీంతో కేంద్ర మంత్రివర్గ విస్తరణ పై మళ్లీ ఊహాగానాలు ప్రారంభం అయ్యాయి.

- మిగతా 2వ పేజీలో



# జోగి ఫ్యామిలీ పంచాయితీ!

తెలుగు రాష్ట్రాల్లో రచ్చ రచ్చ

సోషల్ మీడియాలో ట్రెండింగ్ గా మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబ వ్యవహారం

2లో






# పాత సీసాలో కొత్త సారా నింపుతున్న కవిత!




కెసిఆర్ విఫల పథకాలు ఇస్తానని ప్రకటన

భూమిలేని నిరుపేదకు ఎకరం భూమి

గతంలో దళితులకు ఇస్తానని చెప్పి చేతులెత్తేసిన గులాబీ బాస్

తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకోవాలని చూస్తున్నారు కల్వకుంట్ల కవిత. అందుకే సరికొత్త రాజకీయ కార్యాచరణతో ముందుకు వచ్చారు. కానీ ఆమె ప్రజల్లో కొత్తదనాన్ని నింప లేకపోతున్నారు. పాత కెసిఆర్ ఫార్ములానే అనుసరిస్తున్నారన్న విమర్శలను మూటగట్టుకుంటున్నారు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : తెలంగాణ రక్షణ సేన వేదికగా ఆమె తెరపైకి తెస్తున్న అజెండా, విమర్శల శైలి, సంక్షేమ పథకాల ప్రకటనలు అన్నీ కెసిఆర్ అనుసరించిన పాత రాజకీయ నమూనా మాదిరిగానే ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

- మిగతా 3వ పేజీలో



పెన్షన్ కోసం వయోవృద్ధుల
# ఎదురుచూపు

కొత్త ప్రకటనలో అవకాశం లేకపోవడంపై ఆందోళన




# ఎమ్మెల్సీలుగా ఆ ఇద్దరూ!

సామాజిక సమీకరణలకు పెద్దపీట వేస్తూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత వర్ల రామయ్య, అతి సామాన్య అంగన్వాడి కార్యకర్త రమాదేవి పేరు ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

**సీనియర్ నేతగా..:** తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా వర్ల రామయ్య ఉన్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగుతున్నారు. పార్టీ పరంగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా ఇటీవల నియమితులయ్యారు వర్ల రామయ్య. సుదీర్ఘకాలంగా పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఆయన మాజీ పోలీస్ అధికారి కూడా. చట్టపరమైన, రాజ్యాంగబద్ధమైన అంశాలపై మీడియా వేదికగా గట్టిగానే వాయిస్ వినిపిస్తూ వచ్చారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రతిపక్షాల అణచివేత పై, పోలీస్ వ్యవస్థ దుర్వినియోగంపై న్యాయ పోరాటాలు చేస్తూ.. గవర్నర్ కార్యాలయం తో పాటు ఎన్నికల కమిషన్కు నిరంతరం ఫిర్యాదులు చేస్తుండేవారు. గతంలో రాజ్యసభ ఆశావహుడిగా నిలిచారు. ఓసారి ఓడిపోతానని తెలిసినా రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేశారు. అందుకే ఆయన సుదీర్ఘ సేవలను గుర్తించి చంద్రబాబు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది.

**సాధారణ మహిళకు సైతం..**

మరోవైపు అనంతపురం జిల్లాకు చెందిన అంగన్వాడి సంఘం నేత రమాదేవిని ఎమ్మెల్సీగా అనూహ్య ఎంపిక చేశారు సీఎం చంద్రబాబు. ఎలాంటి రాజకీయ, ఆర్థిక నేపథ్యం లేకపోయినా.. దశాబ్దాలుగా క్షేత్రస్థాయిలో మహిళల హక్కుల కోసం, అంగన్వాడి ప్రాజెక్టుల పురోగతి కోసం, పార్టీ సైనికురాలిగా ప్రజల్లో ఉంటూ ఆమె చేసిన సేవలకు ఈ పదవికి ఎంపిక అయ్యేలా చేశాయి. ఒక సామాన్య మహిళను మండలికి పంపించడం ద్వారా రాష్ట్ర ప్రజలకు సరైన సంకేతాలు పంపాలని చంద్రబాబు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పదవుల రేసులో ఎంతోమంది దిగ్గజాలు ఉన్నప్పటికీ.. ఒక సామాన్య మహిళా నేతకు ఈ అవకాశం ఇవ్వడం ద్వారా సరికొత్త ఒరవడి సృష్టించాలన్నది చంద్రబాబు ఆలోచన. దీనిపై అభినందనలు వెలువెత్తుతున్నాయి.

# తెలంగాణ బిజెపికి షాక్!

తెలంగాణతో పోల్చుకుంటే ఏపీకి ఎక్కువ అవకాశాలు కల్పించారు. జాతీయ ఉపాధ్యక్షుడు పదవి ఇద్దరికి లభించింది. మరొకరికి పార్టీ అనుబంధ విభాగాల సమన్వయకర్తగా కూడా అవకాశం ఇచ్చారు. కానీ తెలంగాణను పూర్తిగా పక్కన పెట్టడం పై పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది.

**ఏపీతో పోల్చుకుంటే..**

ఏపీతో పోల్చుకుంటే తెలంగాణలో బిజెపి బలంగా ఉంది. సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీతో సమానంగా ఎనిమిది పార్లమెంట్ సీట్లను గెలుచుకుంది.. అటువంటి తెలంగాణపై బిజెపి కేంద్ర నాయకత్వం అసంతృప్తిగా ఉంది. స్థానిక నేతల మధ్య వర్గ పోరుతో కేంద్ర నాయకత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీకి ధీటుగా, ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితిని వెనక్కి నెట్టి ముందుకు వెళ్లాల్సిన బిజెపి.. నేతల మధ్య సమన్వయ లోపం కారణంగా వెనుకబడుతోంది. అంతర్గత కుమ్ములాటలు, ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించుకునే ధోరణితో క్షేత్రస్థాయిలో పార్టీ గ్రాఫ్ దిగజారుతోంది. దీనిపై హై కమాండ్ వద్ద పక్కా సమాచారం ఉంది. ఎన్నికల విజయాల తర్వాత మరింత ఐక్యంగా పని చేయాల్సింది పోయి.. గ్రూపులుగా విడిపోయి పార్టీని బజారున పడేస్తున్న వారిపై హై కమాండ్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

**హై కమాండ్ వద్ద సమాచారం**

పశ్చిమ బెంగాల్ తర్వాత తమ లక్ష్యం తెలంగాణ అని ప్రకటించారు బిజెపి పెద్దలు. కానీ ఇప్పుడు జాతీయ కార్యవర్గంలోనే తెలంగాణకు ఆశించిన స్థాయిలో పదవులు దక్కలేదు. ఇక్కడి నేతల తీరుతో హై కమాండ్ విసిగి వేసారి పోయిందని.. అందుకే పదవుల విషయంలో మొండి చేయి చూపిందన్న టాక్ వినిపిస్తోంది. పదవులు ఇచ్చినా విభేదాలతో మరింత రెచ్చిపోతారని భావించి ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ నేతలకు ఇది ఒక షాక్ ట్రీట్మెంట్ అని చెప్పవచ్చు. అంతర్గత విభేదాలను పక్కన పెట్టకపోతే భవిష్యత్తులో ప్రాధాన్యం ఉండదని తేల్చి చెప్పినట్లు అయింది. ఇదే పరిస్థితి కొనసాగితే కేంద్రమంత్రి వర్గంలో కూడా తెలంగాణకు చోటు దక్కడం కష్టమేనన్న టాక్ నడుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## పెన్షన్ కోసం వయోవృద్ధుల ఎదురుచూపు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు నూతన చేయూత పింఛన్ల మంజూరుకు కసరత్తు ప్రారంభించి, అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టింది. అయితే ఈ నిర్ణయం ఏళ్ల తరబడి పింఛన్ల కోసం నిరీక్షిస్తున్న వేలాదిమంది వయోవృద్ధులకు తీవ్ర నిరాశనే మిగిల్చింది. ప్రస్తుతం ఏడు రకాల పింఛన్లకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తుండగా, వృద్ధాప్య పింఛన్లను ఈ జాబితాలో చేర్చకపోవడం తో వృద్ధుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గతంలో వృద్ధాప్య పింఛను వయోపరిమితిని తగ్గించినప్పటికీ అనేక మంది అర్హులకు అవకాశం దక్కలేదు. ఆన్‌లైన ఐడీలు ఓపెన్ కాకపోవడంతో వేలాది మంది అర్హులైన వృద్ధులు దరఖాస్తు చేసుకోలేకపోయారు.

# 22 ఏతో చెలగాటం!



(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో లక్షలాదిమంది చిక్కుల్లో పడ్డారు. రిజిస్ట్రేషన్ల చట్టం 1908 లోని సెక్షన్ 22 ఏ పేరుతో జరుగుతున్న వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు రేపుతోంది. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్, అసైన్డ్, సీలింగ్ నిగుల భూముల పరిరక్షణ పేరుతో చేపట్టిన రెవెన్యూ రికార్డులను అప్డేట్ చేసే ప్రక్రియలో తప్పిదాలు జరిగాయి. క్షేత్రస్థాయి అధికారుల బాధ్యతారాహిత్యంతో లక్షలాదిమంది సామాన్య, మధ్యతరగతి ప్రజల ప్రైవేటు ఆస్తులు నిషేధిత జాబితాలో చేరిపోయాయి. జీవితకాల కష్టార్జితంతో చట్టబద్ధమైన అనుమతులతో కొనుగోలు చేసుకున్న సొంత ఇళ్లు, అపార్ట్మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్ లపై రాత్రికి రాత్రే నిషేధిత ముద్ర పడటంతో సామాన్యుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

**హైదరాబాద్ లోనే అధికం..**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలోనే 22 ఏ రిమార్క్స్ అధికంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 22a జాబితాలో చేరిన ఆస్తుల్లో... దాదాపు 54 శాతానికి పైగా మేడ్చల్- మల్కాజ్గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ కోర్సిటీ జిల్లాల్లోనే ఉన్నాయి.. బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, కూకట్పల్లి, మియాపూర్, చందానగర్, ఉప్పల్ వంటి అత్యంత కీలకమైన నివాస ప్రాంతాల్లోని లక్షకు పైగా ప్రాపర్టీలు.. ఈ జాబితాలో చిక్కుకుపోయాయి. వీటి మార్కెట్ విలువ లక్ష కోట్లకు పైగా ఉంటుందని ఒక అంచనా. ఈ ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బ్యాంకుల రుణాలు, మార్ట్ గేజ్ లు నిలిచిపోయాయి. రియల్ ఎస్టేట్ తో పాటు బ్యాంకింగ్ రంగంలో తీవ్ర ఆందోళన నెలకొంది.

**అవసరాలు దాటక..**

తప్పు అధికార యంత్రాంగానిదైతే ఇప్పుడు ప్రజలు మూల్యం చెల్లించుకుంటున్నారు. అత్యవసర వైద్య ఖర్చులు, పిల్లల ఉన్నత చదువులు, పెళ్లిళ్ల కోసం తమ ఆస్తులను అమ్ముకుందామనుకుంటే వేలాదిమంది ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద లబోదిబోమంటున్నారు. అధికారుల తప్పిదం వల్ల ప్రైవేట్ ఆస్తులు ఈ జాబితాలోకి ఎక్కగా.. ఇప్పుడు మళ్లీ ప్రజలే తమ ఆస్తులను 22ఏ నుంచి తొలగించాలంటూ కలెక్టరేట్లు, రిజిస్టార్ కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సి వస్తోంది. అయితే ఈ పరిస్థితిని గుర్తించిన రెవెన్యూ మంత్రి అధికారుల తప్పిదాలకు క్షమాపణలు చెప్పారు. హై లెవెల్ కమిటీ, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అయితే కేవలం క్షమాపణలతో సరిపెట్టడం కాదు. మొక్కుబడి కమిటీలతో ఈ సమస్య పరిష్కారం కాదు. గతంలో హైకోర్టు ఆదేశాల ద్వారా నిషేధిత జాబితా నుంచి క్లియర్ అయిన భూములను కూడా.. రెవెన్యూ రికార్డుల్లో అప్డేట్ చేయకపోవడం అధికారుల క్షమించరాని నేరం. ప్రజలు దరఖాస్తు చేసుకునే వరకు వేచి చూడకుండా.. ప్రభుత్వమే యుద్ధ ప్రాతిపదికన ఈ డిజిటల్ డేటాను ప్రక్షాళన చేసి.. అన్ని ప్రైవేట్ రిజిస్టర్ లే అవుట్లను వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉంది. ఇటువంటి వాటితో ప్రజా వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం మూటగట్టుకునే అవకాశం ఉంది. ఇక తేల్చుకోవాల్సింది ఆ పార్టీ మాత్రమే.

## దిమాగీ నక్సల్స్..మరో పార్టీ పుట్టుక

న్యూఢిల్లీ: కాక్రోచెస్ అంటూ సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా కాక్రోచ్ జనతాపార్టీ పుట్టుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తన సత్తా చాటింది. ఇప్పుడు ఇలాంటిదే మరో పార్టీ పుట్టుకు వచ్చింది. సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించామని.. దిమాగీ నక్సల్స్ మాత్రం మిగిలారంటూ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా కొత్తపార్టీ పుట్టుకువచ్చింది. మోదీ ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోనే దిమాగీ నక్సల్ అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో తెరిచిన పార్టీ ఖాతాలకు అనూహ్య ఆదరణ లభించింది. ఇన్‌స్టాలో 1.81 లక్షలమంది, ఎక్స్‌లో 7000 మంది ఆ ఖాతాలను అనుసరించారు. ఇన్‌స్టాలో దిమాగి నక్సల్ జనతా పార్టీ అనే పేరుతో ఖాతాలు తెరిచారు. యువత ప్రశ్నించడమే కాదు, సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా వెతకాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఐఐటీ ఢిల్లీ యాభై ఏడవ స్నాతకోత్సవంలో చేసిన వ్యాఖ్యల సంగతి ఎలా ఉన్నా యువత ప్రశ్నిస్తూనే ఉంది. సమస్యలకు పరిష్కారం



చూపాలని ప్రధాని మోడీ అనడం చూస్తుంటే..పాలకులు ఎందుకన్న ప్రశ్న ఉదయిస్తోంది. నిజానికి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది? అధికారంలో ఉన్న పాలకులదాకాదా అన్నది తేల్చాలి. 2014లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు యువతకు ఎన్నో ఆశలు కల్పించింది. ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, తయారీ రంగం విస్తరణ, పెట్టుబడుల పెంపు, అవినీతి నిర్మూలన, నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి అంశాలపై ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ మరచిపోవడం మోడీకి తగదు.

# జోగి ఫ్యామిలీ పంచాయితీ!



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటి పంచాయితీ ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అవుతోంది. సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తోంది. గుట్టుగా నాలుగు గోడల మధ్య ఉండాల్సిన కుటుంబ వ్యవహారాలు ఇప్పుడు అందరికీ తెలిసిపోయి.. ఇదేం రచ్చ రా బాబు అంటూ చర్చించుకునే వరకు పరిస్థితి వచ్చింది. సోషల్ మీడియాలో ఇప్పుడు ఇదే అంశం ట్రెండింగ్ లో ఉంది. గత కొద్ది రోజులుగా జోగి రమేష్ కుటుంబంలో విభేదాల పర్వం నడుస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు గుట్టుగా నాలుగు గోడల మధ్య జరుగుతున్న పంచాయితీ బయటకు వచ్చేసింది.

**రకరకాలుగా చర్చ..**

అసలు జోగి రమేష్ కొడుకు రాజీవ్ కు ఈ పెళ్లి ఇష్టం లేదా? ఇష్టం లేని పెళ్లి చేశారా? ఆయన కాపురానికి పనికిరాదని నలుగురిలో చెప్పేందుకు జరిగిన ప్రయత్నమా? ఇలా రకరకాల చర్చ అయితే జరుగుతోంది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఈ అంశం చాలా డ్యామేజ్ చేస్తోంది. ఇంట్లో గొడవ జరిగితే అది ఆ కుటుంబ సభ్యుల మధ్య ఉండాలి. అయితే నలుగురిలోకి తీసుకొచ్చి అనవసరంగా జోగి రమేష్ అడ్డంగా బుక్కయ్యారు. లేనిపోని వివాదాలను తెచ్చుకున్నారు. పైగా ఆయనపై రాజకీయ దూకుడు ముద్ర ఉంది. దీంతో ఆ కుటుంబ రచ్చతో ప్రత్యర్థులకు ఇది అస్త్రంగా మారింది.

**మాట్లాడేందుకు ఒకచోటకు..**

కొద్ది రోజుల కిందట జోగి రమేష్ కోడలు మేఘన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టారు. ఏడాది కాలంగా మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారు అంటూ తన అత్తింటి లో 11 మందిపై కేసు పెట్టారు మేఘన. అయితే తాజాగా ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని క్రమంలో ఇరు కుటుంబాల వారు మాట్లాడుకునేందుకు వీలుగా ఒకచోట చేరారు. అయితే జోగి రమేష్ ఇంట్లో జరిగిన ఈ పంచాయితీ వీడియో ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతుంది. అయితే వీడియోలో వాళ్లు మాట్లాడుకున్న మాటలను బట్టి చూస్తే రెండు వాదనలు స్పష్టంగా అర్థం అవుతున్నాయి. పెళ్లి సమయంలో రాజీవ్ కి అత్తమామలు మేఘన తల్లిదండ్రులు కట్నంగా కొంత నగదు, నగలు పెట్టారు. అయితే అక్కడకు కొద్ది రోజులకే జోగి రమేష్ సతీమణి శకుంతల అదనపట్టం కావాలని కోడల్ని పదేపదే వేదించినట్లు వీడియోలో మేఘన ఆరోపిస్తోంది. అంతేకాదు తనను కేవలం స్టేటస్ కోసమే అందరి సమక్షంలో కోడలుగా చేసుకుని.. ఇంట్లో పనిమనిషి గా పెట్టుకొని తిండి పెడితే సరిపోతుందా అని మేఘన ప్రశ్నించడం.. జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తనతో కాపురం చేయడం లేదని.. అటువంటప్పుడు పెళ్లి ఎందుకు చేసుకున్నావు అని నిలదీసింది. తనను ఎంత గ్రాండ్ గా అందరి సమక్షంలో పెళ్లి చేసుకున్నాడో .. అంతే పబ్లిక్ గా తన తప్పులేదని.. రాజీవ్ పొరపాటు చేసినట్టుగా ఒప్పుకోవాలని మేఘనా కోరింది. అప్పటివరకు అత్తగారింట్లోనే ఉంటానని తెగేసి చెప్పడం వీడియోలో స్పష్టంగా కనిపించింది.

**నిజం ఒప్పుకున్న రాజీవ్..**

మరోవైపు ఇరు కుటుంబ సభ్యులు మాట్లాడుకుంటున్న సమయంలోనే.. మేఘన మాట్లాడిన తర్వాత జోగి రమేష్ కొడుకు రాజీవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిజం ఒప్పుకున్నాడు. తనకు అసలు ఈ పెళ్లి ఇష్టం లేదని.. ఇంట్లో వాళ్ళని సంతోష పెట్టడానికి తన తండ్రి పదేపదే ఒప్పించడం వల్లే పెళ్లి చేసుకున్నానని చెప్పడమే కాకుండా.. ఆ వీడియోలో తన తండ్రి జోగి రమేష్ ని తప్పుపట్టాడు. పెళ్లి అయిన తర్వాత ఫిజికల్ గా సెట్ అవుతుందని అనుకున్న కానీ.. అలా జరగలేదని.. నావల్ల కాలేదని చెప్పాడు రాజీవ్. తన భార్య మేఘనాతో నీకు జరిగింది అన్యాయమే కానీ.. నీకు తగిలిన నొప్పి మాకు తగలదు అంటూ జోగి రాజీవ్ కామెంట్ చేయడంతో ఆమె కుటుంబ సభ్యులు, పంచాయితీకి వచ్చిన పెద్దమనుషులు అతన్ని వెనక్కి తీసుకెళ్లడం మీడియాలో రికార్డు అయింది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్లో జోగి రమేష్ కుటుంబానిది తప్పు అన్నట్టు ఉంది. జోగి రమేష్ వైసీపీకి చెందిన మాజీ మంత్రి కావడం.. కోడలు మేఘనాది తెలంగాణలో సూర్యాపేట కావడం.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇది హాట్ టాపిక్ గా మారింది.

# కేంద్ర క్యాబినెట్ విస్తరణ!

**రెండు సంవత్సరాలు దాటడంతో..**

కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చారు. బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాలు దాటుతోంది. అందుకే మంత్రి వర్గాన్ని విస్తరిస్తారన్న ప్రచారం గత కొద్ది రోజులుగా ఉంది. ఇప్పుడు బిజెపి కార్యవర్గం ప్రకటించడంతో అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణ పై పడింది. ఈ మొదటి ప్రధాన విస్తరణలో దాదాపు 20 నుంచి 30 మంది వరకు మంత్రుల శాఖల్లో మార్పులు ఉండబోతున్నాయి అనేది ప్రధాన ప్రచారం. అలాగే కొందరికి ఉద్వాసన తప్పదు అనే టాక్ కూడా నడుస్తోంది. త్వరలో ఉత్తర ప్రదేశ్, పంజాబ్, గుజరాత్ వంటి కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని నరేంద్ర మోడీ తన మంత్రివర్గాన్ని విస్తరిస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

**శాఖల ప్రగతి తెలుసుకుంటూ..**

ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ సుదీర్ఘ సమీక్ష చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రుల పనితీరుపై



ఈ సమీక్ష సాగినట్లు తెలుస్తోంది. ట్రాక్ రికార్డు సరిగ్గా లేని మంత్రులను తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తారని ఢిల్లీ వర్గాల్లో విస్తృత చర్చ సాగుతోంది.. అలాగే రాజ్యసభ కాలపరిమితి ముగిసిన కొందరు మంత్రుల రాజీనామాలు, కూటమి భాగస్వామ్యాల సమతుల్యత కూడా ఈ పునర్వ్యవస్థీకరణ లో కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది.

**తెలుగు రాష్టాలకు ప్రాధాన్యం..**

ప్రధానంగా ఈసారి ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోడీ మంచి అవకాశాలు కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది. ఏపీ నుంచి భాగస్వామ్య పార్టీ టిడిపికి ఒక సహాయ మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. ఇంకోవైపు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని.. మరో ఇద్దరు ఎంపీలకు కేంద్రమంత్రి పదవులు ఇస్తారని తెలుస్తోంది. ప్రధానంగా ఈటెల రాజేందర్, డీకే అరుణ పేర్లు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరికీ కేంద్ర మంత్రులుగా అవకాశం ఇస్తే రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి దోహదపడుతుంది అనేది కేంద్ర పెద్దల ఆలోచనగా తెలుస్తోంది.

# భాగ్యనగరంలో వన్ వే!



**ట్రాఫిక్ పరిష్కారం కోసం..**

భాగ్యనగరంలో నానాటికి ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. వీటికి పరిష్కారం మార్గం చూపించే ప్రయత్నంలో ఉంది తెలంగాణ ప్రభుత్వం. అయితే జంట నగరాల్లో శాశ్వత ట్రాఫిక్ పరిష్కారం చూపేందుకు కేటీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ఆరు ప్రధాన జంక్షన్ లలో.. మొత్తం ఏడు మల్టీ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్లు, ఏడు డైరెక్షనల్ అండర్ పాసులు నిర్మించనున్నారు. వీక్ అవర్స్ లో గంటకు 15 వేలకు పైగా కార్ల సామర్థ్యంతో.. కిక్కిరిసిపోయే జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్, రోడ్ నెంబర్ 45, ఫిలింనగర్, మహారాజా అగ్రసేన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ లను రెండు ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టనున్నారు. వీటిని నిరంతరాయంగా చేపట్టేందుకు... త్వరితగతిన సాగాలన్న ఉద్దేశంతో పోలీస్ విభాగం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో ఈ వన్వే విధానాన్ని అమలు చేస్తున్నారు.

**అంతా గందరగోళం..**

భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలు గురించి తెలియంది కాదు. నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకుపోయే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మాదాపూర్ మార్గాల్లో ఉన్నట్టుండి రూట్లు మారడం వల్ల ప్రారంభంలో తీవ్ర గందరగోళం, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది. కాలనీ రోడ్లపై అదనపు ట్రాఫిక్ ఒత్తిడి పెరగడం, డైవర్షన్ల కారణంగా వాహనదారులు కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి రావడంతో ఐటీ ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అయితే మరో రెండేళ్ల పాటు ఈ ప్రాజెక్టు పనులు జరగనుండడంతో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పేలా లేవు. అయితే పనులు పూర్తయితే మాత్రం ట్రాఫిక్ ఫ్రీ నగరంగా భాగ్యనగరం అవతరించే అవకాశం ఉంది.



# పాత సీసాలో కొత్త సారా నింపుతున్న కవిత!

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా కవిత చాలా రకాల హామీలు ప్రకటించారు. కార్యాచరణ ప్రజల్లోకి వెళ్ళినా.. అది ఒకప్పటి చూసి అలవాటు పడిన విన్యాసాలనే కనిపిస్తోంది. తెలంగాణ వాటర్ లను సరికొత్తగా ఆకట్టుకునేలా లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అధికారంలోకి వస్తే భూలక్ష్మి పథకం కింద భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం చొప్పున భూమి ఇస్తామంటూ కవితా సంచలన ప్రకటన చేశారు. అయితే గతంలో అంటే 2014 ఎన్నికలకు ముందు కెసిఆర్ దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని ప్రకటించి.. అధికారంలోకి వచ్చాక అమలు చేయలేక చేతులెత్తేశారు. ఆ చేదు అనుభవం ఇంకా ప్రజల మదిలోనే ఉంది. ఇప్పుడు కవిత అదే తరహా ఎకరం భూమి పథకం ప్రకటించడం పాత సీసాలో కొత్త సారా పోసినట్టే అన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నేటి భూముల ధరలు, భూ సేకరణ సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకుంటే.. ఇలాంటి పాతకాలపు ఉచిత హామీలు ప్రజలను అంత సులభంగా ఆకర్షించడం కష్టమేనన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**నమ్మశక్యం కాని హామీలు..**

సాధారణంగా రాజకీయ పార్టీలు అధికారంలోకి రావాలంటే ఎన్నెన్నో హామీలు ఇస్తాయి. అయితే ఆ హామీలు నమ్మశక్యంగా ఉండాలి. తాము ఇచ్చే హామీలు ఆచరణ సాధ్యమేనని ప్రజలు భావించాలి. అన్నింటికీ మించి తాము ఇతరుల కంటే భిన్నం అని చాటి చెప్పాలి. కెసిఆర్ ప్రకటించిన ఒక పథకం.. అది కూడా ఫెయిల్ అయిన పథకాన్ని మళ్లీ గుర్తు చేసి కవిత వ్యూహాత్మక తప్పిదానికి పాల్పడ్డారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**సరికొత్త ఆలోచనలతో..**

ప్రస్తుతం తెలంగాణలో కవిత రాజకీయంగా రాణించాలంటే గులాబీ పార్టీ వైఫల్యాలను తన పార్టీకి అంటించుకునే ప్రయత్నం మానుకోవాలి. సమకాలీన సమస్యలపై సరికొత్త ఆలోచనలు చూపించాల్సిన అవసరం ఉంది. కెసిఆర్ బాటలో కేవలం భారీ ప్రకటనలు చేసి చేతులు దులుపుకోవడం కంటే.. ప్రతిపాదిత ప్రణాళికలను క్షేత్రస్థాయిలో ప్రజలు నమ్మేలా ఒక బలమైన ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని నిరూపించుకుంటేనే కవితకు రాజకీయంగా ఉన్నతి. లేకుంటే మాత్రం ఈ ప్రకటనలు ఎంత మాత్రం ఫలించకపోగా.. చేటు తేవడం ఖాయం.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపూరశీ, ఆగష్టు 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండలం చిమిర్యాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం, బడుగు బలహీన వర్గాల కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు మొగుదాల స్వామి గౌడ్ సంఘం సభ్యులు ముప్పిడి జంగయ్య గౌడ్ , సుర్వి గాలయ్య గౌడ్ , ఉప్పల సాలయ్య గౌడ్ , మొ గుదాల యాదయ్య గౌడ్ , సుర్వి ముత్యాలు గౌడ్ , సుర్వి శీను గౌడ్, సుర్వి యాదయ్య గౌడ్ , సుర్వి అంజయ్య గౌడ్ , ముప్పిడి అంజయ్య గౌడ్, మొగుదాల నరసింహ గౌడ్ , మొగుదాల కృష్ణయ్య గౌడ్, చెరుకు కిషన్ గౌడు , ఉప్పల ఎట్టయ్య గౌడ్ , మొగుదాల లింగస్వామి గౌడ్, ఉప్పల నరేష్ గౌడ్ , మొగుదాల లింగస్వామి గౌడ్, మొగుదాల శేఖర్ గౌడ్, ముప్పిడి రాజు గౌడ్, సుర్వి చిన్న అంజయ్య గౌడు, సుర్వి శంకర్ గౌడ్, ఉప్పల రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది...!

**ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..!**

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి...!**



**క్రైమ్ మిర్రర్: కొందుర్గు :-** పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని చల్లా నర్సింహా రెడ్డి పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు, కొందుర్గు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించి, వాటిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జితేందర్, దామోదర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శులు గోవర్ధన్ గౌడ్, అంజి రెడ్డి, మల్లేష్ గౌడ్, మంగులాల్ నాయక్, జాకారం శేఖర్, సత్యం రెడ్డి, బ్యాటరీ కృష్ణారెడ్డి, రాములు గౌడ్, పలు గ్రామాల సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు బోరేగా నరేందర్, బోరేగా యాదయ్య, వజ్రమ్మ, శ్రీనివాస్ నాయక్, మంత్రి మల్లేష్, మల్లయ్య, రామస్వామి, మనయ్య, నర్సింలు, గోపాల్, అమర్‌నాథ్, ఎస్సీ సెల్ నాయకులు జలు హరీష్, నరేష్, శ్రీకాంత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు..

## బహుజన రాజ్య స్థాపనకు సర్వాయిపాపన్న చేసిన పోరాటం చిరస్మరణీయం

**టిపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్**





**కూకట్ పల్లి, ఆగస్టు 18 (క్రైమ్ మిర్రర్) :** బహుజనుల బాగుకోసం కత్తిపట్టిన పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు మూసాపేటలోని జనతానగర్ లో శేఖర్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టిపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపనకు సర్వాయిపాపన్న పోరాటం చేసి చరిత్రలో చిరస్మరణీయుడు అయ్యారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బహుజనులకు సముచిత స్థానం కల్పించి గౌరవించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, డివిజన్ ప్రెసిడెంట్ తూము సంతోష్ , డివిజన్ ప్రెసిడెంట్ కలికోట శంకర్, సీనియర్ నాయకులు సునీల్, నాగరాజు, యూత్ కాంగ్రెస్ సలీం, సీనియర్ నాయకులు చున్నుపాషా, కేబుల్ శ్రీను, మధు, సప్పిడి భాస్కర్, సచిన్, లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని కేంద్ర ప్రభుత్వాన్ని మార్చాలి...: సిపిఐ బస్సు యాత్ర....





క్రైమ్ మిర్రర్ శేర్లింగంపల్లి ప్రతినిధి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలమాకుల జంగయ్య విమర్శించారు. సిపిఐ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బుధవారం బస్సు యాత్ర నిర్వహించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు–కార్మిక సమస్యలపై కేంద్రం చిత్తశుద్ధితో స్పందించాలని డిమాండ్ చేశారు.దేశ సంపదను కార్పొరేట్‌లకు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతోందని ఆరోపించారు. ప్రజలను మతం, కులం పేరుతో విడగొట్టే రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.మార్పు జరిగే వరకు ప్రజలను మేల్కొల్పుతాం – ఉద్యమిస్తాం" అని జంగయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి కె.చందు యాదవ్ అధ్యక్షత వహించారు. పుస్తకాల నర్సింగ్ రావు, పర్వతాలు, బుద్దాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ , పాలకవీడు:** బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 376 వ జయంతి వేడుకలు పాలక వీడు మండల కేంద్రము లో జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ సంఘం నాయకులు మాట్లాడుతూ పాపన్నగౌడ్ సేవలను సాహసాలను కొనియాడారు.నేటి యువత కూడా పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం హైదారాబాద్ లోని ట్యాంక్ బండ పై పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కూడా బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అని,ఈ మహత్తర కార్యక్రమానికి కృషి చేసిన ప్రతిఒక్కరికీ, రాష్ట్ర ప్రభుత్వం కు జై గౌడ్ ఉద్యమం సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ అలాగే జనగామ జిల్లాకు కూడా పాపన్న గౌడ్ పెరుపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జై...

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



## ఓటు హక్కు.. జాబితాలోనే కాదు, ప్రజాస్వామ్యంలోనూ ఉండాలి!

ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు వెన్నెముక. ప్రజలు తమ పాలకులను ఎన్నుకునే అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు. అలాంటి ఓటు హక్కుకు సంబంధించిన జాబితాలో చిన్న పొరపాటు జరిగినా దాని ప్రభావం మాత్రం చాలా పెద్దదే. తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నేపథ్యంలో వెలువడుతున్న గణాంకాలు ఇప్పుడు సహజంగానే ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.ముసాయిదా ఓటర్ల జాబితాలో సుమారు 73.3 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించినట్లు తాజా నివేదికలు చెబుతున్నాయి. ఇందులో మరణించినవారు, వేరే ప్రాంతాలకు తరలిపోయినవారు, గైర్హాజరైనవారు, డూప్లికేట్ నమోదులు వంటి కారణాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. అయితే అసలు ప్రశ్న ఒక్కటే---నిజమైన ఓటరు పేరు పొరపాటున తొలగించబడలేదా?ఒక ఓటరు పేరు జాబితాలో లేకపోతే ఎన్నికల రోజున అతని చేతిలో ఉన్న ఓటరు గుర్తింపు కార్డు కూడా ప్రయోజనం ఇవ్వకపోవచ్చు. అందుకే ఓటర్ల జాబితా శుద్ధీకరణ ఎంత అవసరమో, అదే స్థాయిలో పారదర్శకత కూడా అవసరం.రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవడం కాకుండా ప్రజల హక్కుల పరిరక్షణకు ముందుకు రావాలి. ఎన్నికల సంఘం కూడా ప్రతి తొలగింపుకు స్పష్టమైన కారణం, అభ్యంతరం చెప్పేందుకు తగిన అవకాశం, సులభమైన పునరుద్ధరణ ప్రక్రియ కల్పించాలి.ప్రజలు కూడా నిర్లక్ష్యం చేయకూడదు. తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలి. తప్పులు ఉంటే సకాలంలో అభ్యంతరాలు నమోదు చేయాలి.ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్నది తర్వాతి విషయం. కానీ ఎవరికి ఓటు వేసే అవకాశం లేకుండా పోయిందన్నదే ముందుగా ఆలోచించాల్సిన విషయం.ఓటర్ల జాబితా శుద్ధీకరణ పేరుతో ఒక్క అర్హుడి ఓటు కూడా పోకూడదు. అదే సమయంలో అనర్హుల పేర్లు కొనసాగకుండా కఠినమైన ధృవీకరణ జరగాలి. ఎందుకంటే ఓటు ఒక సంఖ్య కాదు... అది ఒక పౌరుడి హక్కు. ఆ హక్కును కాపాడటం ప్రభుత్వానిదీ, ఎన్నికల వ్యవస్థదీ, రాజకీయ పార్టీలదీ, ప్రతి పౌరుడిదీ బాధ్యత.

## ఆత్మగౌరవం.. మనిషి అసలైన ఆస్తి

**మానవ జీవితం రంగుల మయం, విలువల సమాహారం. సమాజంలో ఒక వ్యక్తికి ఉండే హోదా, ఆస్తిపాస్తులు, అధికారం కంటే అత్యంత విలువైనది మరొకటి ఉంది. అదే స్వీయ గౌరవం లేదా ఆత్మగౌరవం . ఇది కేవలం ఒక పదం కాదు.మనిషి అంతరాత్మ పలికే ధైర్య వచనం.**

ఒక వ్యక్తి తన గురించి తాను ఏమనుకుంటున్నాడు? తన సామర్థ్యాల మీద తనకెంత నమ్మకం ఉంది? అనే అంశాలే అతని జీవిత గమనాన్ని నిర్దేశిస్తాయి. ఈ స్వీయ గౌరవం కోల్పోతే, ఆ వ్యక్తి ఒక దీపం లేని గదిలా చీకటిలో ఉండిపోతాడు. చాలామంది స్వీయ గౌరవాన్ని అహంకారం తో పొరబడుతుంటారు. కానీ ఈ రెండింటికీ ఆకాశానికి, భూమికి ఉన్నంత తేడా ఉంది. అహంకారం అంటే నేనే అందరికంటే గొప్పవాడిని అనుకోవడం. స్వీయ గౌరవం అంటే నేను కూడా అందరిలాగే విలువైన వాడిని, నాకంటూ కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి అని నమ్మడం. ఇది పుట్టుకతోనే తాకట్టు పెట్టి కూడా వేధింపులను భరిస్తుంటారు, ఎందుకంటే వారికి నేను ఒంటరిగా బతకలేను లేదా నాకు ఇంతకంటే మంచి జీవితం దొరకదు అనే భయం ఉంటుంది.నిజమైన స్నేహితుడు మనల్ని మనలాగే ప్రేమిస్తాడు. కానీ ఆత్మగౌరవం లేని వారు తప్పుడు స్నేహాల వలలో చిక్కుకుంటారు. తమను వాడుకునే వారిని కూడా స్నేహితులు అనుకుని పొరబడతారు. ఎవరైనా చిన్న జోక్ వేసినా, అది తనను ఉద్దేశించి చేసిన అవమానంగా భావించి కుంచించుకుపోతారు.నేటి పోటీ ప్రపంచంలో ఆత్మవిశ్వాసమే ఆయుధం. ఆత్మగౌరవం లేని ఉద్యోగి ఎంత ప్రతిభ ఉన్నా వెనుకబడిపోతాడు. ఈ ప్రాజెక్ట్ నేను చేయగలనా? ఒకవేళ ఫెయిల్ అయితే అందరూ నవ్వుతారు అనే భయంతో కొత్త బాధ్యతలను తీసుకోరు.పని పట్ల భయం వల్ల దానిని వాయిదా వేస్తుంటారు. ఇది వారి కెరీర్ గ్రాఫ్ పడిపోవడానికి కారణమవుతుంది.ఏదైనా విజయం సాధించినా, అది తన కష్టం వల్ల కాకుండా లక్ వల్ల వచ్చిందని మాట్లాడుకుంటే, పిల్లలు కూడా అదే నేర్చుకుంటారు. పిల్లల చిన్న చిన్న విజయాలను అభినందించడం, వారు తప్పు చేసినప్పుడు మనిషిని కాకుండా ఆ తప్పును మాత్రమే విమర్శించడం నేర్చుకోవాలి. నువ్వు దేనికీ పనికిరావు అనే ఒక్క మాట ఆ బిడ్డ భవిష్యత్తును నాశనం చేయగలదు. కోల్పోయిన ఆత్మగౌరవాన్ని తిరిగి సంపాదించుకోవడం అసాధ్యం కాదు. ఇది ఒక ప్రయాణం. మీలో ఉన్న ప్లస్ పాయింట్స్ ఏమిటో ఒక పేపర్ మీద రాయండి. మీరు ఇతరులకు చేసిన చిన్న సహాయం కూడా మీ గొప్పతనమే.మిమ్మల్ని తక్కువ చేసే హక్కు ఎవరికీ లేదు. అవసరమైనప్పుడు వద్దు లేదా లేదు అని చెప్పడం నేర్చుకోండి. ఇది ఆత్మగౌరవానికి మొదటి మెట్టు.ఒకేసారి హిమాలయాలు ఎక్కలేం. చిన్న చిన్న పనులు పూర్తి చేస్తూ, మిమ్మల్ని మీరు మెచ్చుకోండి. మిమ్మల్ని ఉత్సాహపరిచే వ్యక్తులతో స్నేహం చేయండి. విషపూరితమైన బంధాల నుండి బయటకు రండి. అవసరమైతే థెరపిస్ట్ లేదా కౌన్సిలర్ సహాయం

ఎవరికీ రాదు. ఒక శిశువు పెరుగుతున్న క్రమంలో, చుట్టూ ఉన్న పరిసరాలు, తల్లిదండ్రుల మాటలు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ద్వారా ఇది రూపుదిద్దుకుంటుంది. చిన్నప్పుడు ఒక చిన్న బొమ్మ గీసినప్పుడు చాలా బాగుంది అని మెచ్చుకుంటే, ఆ బిడ్డలో తనపై తనకి నమ్మకం పెరుగుతుంది. అదే నీకు చేతకాదు అని విమర్శిస్తే, అక్కడ ఆత్మగౌరవ క్షీణత మొదలవుతుంది.మనం నివసించే సమాజం ఒక్కోసారి చాలా కఠినంగా ఉంటుంది. వ్యక్తిలో ఆత్మగౌరవం తగ్గడానికి ప్రధానంగా ఈ అంశాలు కారణమవుతాయి,ఇంట్లో కానీ, ఆఫీసులో కానీ చేసే పనిని ఎప్పుడూ తక్కువ చేసి చూడటం వల్ల వ్యక్తి మానసికంగా కుంగిపోతాడు. వాడిని చూడు ఎంత బాగా చదువుతున్నాడో, నువ్వు ఎందుకు పనికిరావు అనే పోలికలు మనిషిలో ఉన్న సహజ సిద్ధమైన ప్రతిభను చంపేస్తాయి.ఒకసారి ఓడిపోగానే జీవితం అయిపోయిందనుకోవడం. ఆ ఓటమికి సమాజం ఇచ్చే వింత తీర్పులు వ్యక్తిని తనను తాను నిందించుకునేలా చేస్తాయి.బహిరంగంగా అందరి ముందు అవమానానికి గురైనప్పుడు, ఆ గాయం మనిషి మనసుపై చెరగని ముద్ర వేస్తుంది.స్వీయ గౌరవం కోల్పోయిన వ్యక్తి నిరంతరం తనలో తాను ఒక యుద్ధం చేస్తూ ఉంటాడు. దీని ప్రభావం మానసిక ఆరోగ్యంపై తీవ్రంగా ఉంటుంది.నేను దేనికీ పనికిరాను అనే భావన మెదడులో పాతుకుపోయినప్పుడు అది డిప్రెషన్‌కు దారితీస్తుంది. రేపటి గురించి భయం, నిరంతర ఆందోళన వారిని వెంటాడుతుంటాయి.మనతో మనం మాట్లాడుకునే మాటలు చాలా శక్తివంతమైనవి. ఆత్మగౌరవం లేని వారు ఎప్పుడూ నావల్ల కాదు,నేను అదృష్టవంతుడిని కాను అని ప్రతికూలంగా మాట్లాడుకుంటారు. ఇది వారి చుట్టూ ఒక ప్రతికూల వలయాన్ని సృష్టిస్తుంది.మనిషి ఒంటరిగా బతకలేడు. కానీ స్వీయ గౌరవం లేకపోతే ఇతరులతో బంధాలను పంచుకోవడం ఒక భారంలా మారుతుంది.భార్యాభర్తల మధ్య గౌరవం సమానంగా ఉండాలి. ఒక భాగస్వామి తనను తాను తక్కువగా భావిస్తే, వారు ఎప్పుడూ ఎదుటివారి ఆమోదం కోసం పాకులాడుతుంటారు. నన్ను ప్రేమిస్తున్నావా?,నేను బాగున్నానా? అని పదే పదే అడగడం వెనుక ఉన్నది ప్రేమ కాదు, అభద్రతా భావం. దీనివల్ల బంధంలో అసంతృప్తి పెరుగుతుంది. కొందరు తమ గౌరవాన్ని




నమ్ముతారు. దీనిని సైకాలజీలో ఇంపోస్టర్ సిండ్రోమ్ అంటారు.మనస్సు శరీరానికి ప్రతిబింబం. మనసులో ఒత్తిడి ఉంటే అది శరీరంపై రకరకాలుగా కనిపిస్తుంది. ఆలోచనల సుడిగుండంలో పడి రాత్రంతా నిద్ర పట్టకపోవడం.ఒత్తిడి వల్ల కొందరు అతిగా తింటారు, మరికొందరు అసలు తినరు. ఇది స్థూలకాయం లేదా నీరసానికి దారితీస్తుంది. మనసులో ఉన్న వెలితిని పూడ్చుకోవడానికి, బాధను మర్చిపోవడానికి మద్యం, ధూమపానం లేదా మాదక ద్రవ్యాలకు బానిసలయ్యే ప్రమాదం ఉంది. తన శరీరాన్ని తను గౌరవించుకోని వ్యక్తి, దాని ఆరోగ్యం గురించి పట్టించుకోడు.స్వీయ గౌరవం లేని వ్యక్తులు సామాజికంగా ఒంటరి అయిపోతుంటారు. పదిమంది ఉన్న చోటికి వెళ్లడానికి వారు జంకుతారు. నేను మాట్లాడితే ఎవరైనా ఏమైనా అనుకుంటారేమో,నా బట్టలు బాగున్నాయా లేదా? అనే చిన్న చిన్న విషయాలే వారిని ఇబ్బంది పెడతాయి. ఈ ఒంటరితనం వారిని సమాజానికి దూరం చేసి, మరింత మానసిక కుంగుబాటుకు గురి చేస్తుంది.మనం మన పిల్లలకు ఇచ్చే అతిపెద్ద ఆస్తి డబ్బు కాదు, ఆత్మగౌరవం. తల్లిదండ్రులు తమను తాము తక్కువ చేసుకుని

తీసుకోండి. మనసు గాయపడినప్పుడు వైద్యం చేయించుకోవడం తప్పు కాదు.జీవితం ఒక అద్భుతమైన అవకాశం. ఇందులో ఆటుపోట్లు సహజం. కానీ, మనల్ని మనం గౌరవించుకోవడం మానేసిన రోజున, ప్రపంచం కూడా మనల్ని గౌరవించడం ఆపేస్తుంది. నన్ను నేను ప్రేమిస్తున్నాను, గౌరవిస్తున్నాను అని గట్టిగా చెప్పగలిగే ధైర్యం ప్రతి ఒక్కరిలో ఉండాలి. గుర్తుంచుకోండి, సూర్యుడు అందరికీ సమానంగా వెలుగునిస్తాడు. మీరు ఏ పరిస్థితుల్లో ఉన్నా, మీకంటూ ఒక ప్రత్యేకత ఉంది. ఆత్మగౌరవం అనేది మనం ఇతరుల నుండి ఆశించేది కాదు, మనకు మనం ఇచ్చుకునే బహుమతి. మీ విలువను గుర్తించండి, తలెత్తుకుని జీవించండి.




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


## సోలార్ పవర్‌లో స్వయం సమృద్ధి సాధించాలి!

**దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని, విదేశాలపై ఆధారపడడం మానుకోవాలని ప్రధాని మోడీ ఎర్రకోట్ నుంచి ఇచ్చిన సందేశం ఆలోచింపచేసేదిగా ఉంది. అయితే దేశాన్ని స్వయం సమృద్ధిగా నిలపాల్సిన బాధ్యత పాలకులదే. ముఖ్యంగా ఇంధన, ఆహార రంగాల్లో మనం మరింత బలం కావాల్సి ఉంది. 140 కోట్ల జనాభా కలిగిన భారత్ తన ఇంధన అసవరాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడు తోంది. 88.5 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. సహజవాయువు, పెట్రోలియం ఇలా అన్నింటికి గల్ఫ్, రష్యా, అమెరికా వంటి దేశాలే దిక్కు. అంతర్జాతీయ పరిణామాలకు భారత ఇంధన భద్రత ఒడిదొడు కులకు లోనవుతోంది.**



ఇటీవల హార్ముజ్ జలసంధి, ఇరాన్ అమెరికా యుద్ధం వల్ల భారత్ లో ఎల్పీజీ కొరత ఏర్పడింది. ఎక్కువ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఒక్క యుద్ధం వస్తే ఎంతగా ఒడిదుడుకులకు లోనవుతాం. అందువల్ల సహజ వనరులను అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. విదేశాల నుంచి అదేపనిగా అవసరం ఉన్నా లేకున్నా దిగుమతలును చేసుకోవడం వల్ల దేశీయంగా ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ దుస్థితి నుంచి మనం బయటపడాలి. ముఖ్యంగా ఉప్పులు, పప్పులు, నూనెలపై ఆంక్షలు విధించుకోవాలి. దేశీయంగా ఆహార ఉత్పత్తులను పెంచుకోవాలి. సేంద్రియ వ్యవసాయం తప్పనిసరి చేయాలి. ఇకపోతే గ్యాస్, పెట్ర తదితర ఉత్పత్తులపైనా అన్వేషణ సాగాలి. మన సముద్ర భాగాల్లోనే గ్యాస్ లేదా పెట్రోలియం నిల్వలు వెలుగులోకి వస్తే భారతదేశానికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రధాని మోడీ కూడా సముద్ర మథనం గురించి చెప్పారు. ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ.. సముద్ర మంథన్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. భారత జలాల్లో సముద్ర అడుగు భాగాల్లో ఇంధన వనరుల కోసం అన్వేషన కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యల్ని వెల్లడించారు. భారత్ తన ఇంధన అవసరాల్లో మెజారిటీ దిగుమతులపై ఆధారపడు తోంది. అయితే, గతంలో భారత్‌లో ఆఫ్‌షోర్ అన్వేషణకు సంబంధించిన ప్రాంతాల్లో దాదాపు 99 శాతం ప్రాంతాన్ని గతంలో 'నో-గో' జోన్‌లుగా ప్రకటించినట్లు, ఇప్పుడు వాటిలో చాలా ప్రాంతాలను అన్వేషణ కోసం తెరిచినట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల గ్యాస్, పెట్రోలియం వంటి ఇంధనాన్ని గుర్తించే ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. భారత్ ఇంధన నిల్వల్ని అన్వేషించేందుకు 'సముద్ర మంథన్' అనే నేషనల్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప÷-లోరేషన్ స్కీమ్ ప్రకటించింది. భారతదేశ సముద్ర తీర ప్రాంతాల్లోని బేసిన్లలో చమురు, సహజ వాయువు నిల్వలను గుర్తించి భవిష్యత్తులో ఉత్పత్తి పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. 2026 జూలై 31న కేంద్ర మంత్రివర్గం ఈ పథకానికి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు రూ.84,084 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో సముద్ర అడుగుభాగంలోని భౌగోళిక నిర్మాణాలను గుర్తించేందుకు సిస్మిక్ సర్వేలు, డీప్ సీ, అల్ట్రా డీప్ వాటర్ డ్రిల్లింగ్,సైంటిఫిక్ డ్రిల్లింగ్, సాధారణ ఆఫ్‌షోర్ మౌలిక వసతులు, చమురు-గ్యాస్ తయారీ వంటివి ఉంటాయి. ఈ పథకం ద్వారా 600 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా ఆయిల్ ఈక్వివలెంట్ హైడ్రోకార్బన్ నిల్వలు దేశానికి సమకూర్చవచ్చని, దేశీయ ఉత్పత్తి పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ ప్రకారం భారత్‌కు తొమ్మిది ఆఫ్‌షోర్ బేసిన్లు ఉన్నాయి. ఇవి మొత్తం సుమారు 17.3 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం నో-గో ఏరియా ప్రాంతాలను 13.67 లక్షల చదరపు కిలోమీటర్ల నుంచి 24,832 చదరపు కిలోమీటర్లకు తగ్గించారు. దీని ద్వారా భారత్‌కు చెందిన 23.6 లక్షల చదరపు కిలోమీటర్ల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్(ఇఇజి)లో సుమారు 99 శాతం ప్రాంతం అన్వేషణకు అందుబాటులోకి

వచ్చింది. ఈ ఏరియాల్లో అన్వేషణ పెరుగుతుంది. అన్వేషణ పెరిగినంత మాత్రాన ఖచ్చితంగా గ్యాస్, పెట్రోలియం ఉంటుదని హామీ ఇవ్వదు. డీప్-సీ ఎక్స్‌ప్లోరేషన్ చాలా ఖరీదైనది, సాంకేతికంగా క్లిష్టమైనది, ఫలితాలు అనిశ్చితంగా ఉండే ప్రక్రియ. అందుకే మెరుగైన భౌగోళిక డేటా, మరిన్ని డ్రిల్లింగ్ కార్యకలాపాలు, కొత్త మౌలిక వసతుల ద్వారా అన్వేషణ నుంచి ఉత్పత్తి దశకు చేరే అవకాశాలను 'సముద్ర మథన్' పెంచే ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే భారత ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. అదే సమయంలో బయో ఇంధనాలపైనా ప్రయత్నాలు సాగాలి. పరిశోధనలు చేపట్టాల్సి ఉంది. సోలార్ పవర్ పరిశోధనలు విస్తృతం కావాలి. దీనిలో విజయం సాధిస్తే ఇంధన కొరతను అధిగమించవచ్చు. ఈ దిశగా పరిశోధనలు పెరగాలి. సోలార్ పవర్‌ను చౌకగా ఉత్పత్తి చేసుకునే దశకు చేరుకోవాలి. అప్పుడే మనకు భవిష్యత్ సులువు కాగలదు. అతిగా విదేవాలపై ఆధారపడాల్సిన ఆగత్యం పోతుంది. దీంతో ఇంధన అవసరాలతో పాటు, విద్యుత్ సంక్షోభం కూడా తొలగనుంది.

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

### ఈ నెల 29 నుంచి 31 వరకు సీపీఐ(ఎం) పాదయాత్ర

### రౌండ్‌టేబుల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్,

### ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, బస్వాపూర్ ప్రాజెక్టు భూనిర్వాసితుల నాయకులు కాలభైరవ

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో , ఆగస్టు 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ నెల 29,30,31 తేదీల్లో భువనగిరి పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ తెలిపారు. మంగళవారం భువనగిరిలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో దాదాపు 20 ఏళ్లుగా పలు సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ఆందోళనలు చేపట్టినప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందిస్తున్నారని, ఆ తర్వాత సమస్యలను మళ్లీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయాలి అని బస్వాపురం ప్రాజెక్టు దాదాపు 90 శాతం పూర్తయిందని, మిగిలిన పనులు పూర్తి చేస్తే రైతులకు నీరు అందించే అవకాశం ఉందని జహంగీర్ తెలిపారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు సుమారు రూ.420 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారని అన్నారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా రిజర్వాయర్‌లో నీటిని నింపితే సమీప గ్రామాలు, తండాలు మునిగిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గంధమల్ల, చర్లగూడపై శ్రద్ధ చూపాలి అని వారు డిమాండ్ చేశారు. చర్లగూడ ప్రాజెక్టు సుమారు 12 టీఎంసీలు, గంధమల్ల ప్రాజెక్టు 1.4 టీఎంసీల సామర్థ్యంతో ఉన్నాయని తెలిపారు. గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి ఏడాది దాటినా పనుల్లో ఆశించిన పురోగతి లేదని విమర్శించారు.శివన్నగూడెం ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ.6,200 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.1,500 కోట్ల మేర పనులు జరిగినట్లు తెలిపారు. నిధులు సరిపోక పనులు నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు. చౌటుప్పల్, నారాయణపురం ప్రాంతాలకు నీరు అందించే ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కాల్వల పరిస్థితి కూడా దయనీయం

ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి, బునాదిగాని కాల్వల రెండో దశ పనులు నిధుల కొరతతో నిలిచిపోయాయని జహంగీర్ తెలిపారు. ఆలేరు ప్రాంతంలో కాల్వలు తవ్వి, లైనింగ్ చేసినా దాదాపు పదేళ్లుగా నీరు అందడం లేదన్నారు. బృందావన్ కాల్వలో చెత్త పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయని, ఆసిఫ్‌నగర్ కాల్వ నిర్వహణ కూడా సరిగా లేదని అన్నారు. మూసీ ప్రక్షాళనతో నీటి సమస్యకు పరిష్కారంమూసీ ప్రక్షాళనను కేవలం రోడ్ల విస్తరణ, పర్యాటక అభివృద్ధికే పరిమితం చేయకుండా సాగు, తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. గోదావరి జలాలను మూసీతో అనుసంధానం చేసే అవకాశం, రిజర్వాయర్లు, కాల్వలకు నీరు అందించే ప్రణాళికను



ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నుంచి బాపూఘాట్ వరకు మూసీ ప్రక్షాళన పనులకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రాంతాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. షామీర్‌పేట రిజర్వాయర్‌ను కూడా గతంలో ప్రతిపాదించిన విధంగా వినియోగించి ఈ ప్రాంతానికి సాగునీరు అందించే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. 29 నుంచి పాదయాత్ర పెండింగ్ ప్రాజెక్టులపై ప్రభుత్వం కదిలేలా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని సీపీఐ(ఎం) నిర్ణయించింది. ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరిలో పాదయాత్ర నిర్వహించి, అనంతరం ఇందిరాపార్క్ వద్ద బహిరంగ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.పాదయాత్రను మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్.వీరయ్య ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు జాన్ వెస్లీ, జూలకంటి రంగారెడ్డి తదితరులు హాజరవుతారని చెప్పారు.

పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి ఉద్యమించాలని జహంగీర్ పిలుపునిచ్చారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్ర, ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.సాగు, తాగునీటి కోసం ఐక్య ఉద్యమాలు అవసరం అని వారు అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకుడు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ 1987 నుంచి నీటి కోసం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు అనేక ఉద్యమాలు నిర్వహించాయని గుర్తు చేశారు. అప్పటి ఉద్యమాల ఫలితంగానే దేవాదుల ప్రాజెక్టు ప్రారంభమైందన్నారు. దేవాదుల ప్రాజెక్టును తపాస్‌పల్లి నుంచి షామీర్‌పేట వరకు పూర్తి చేసి ఉంటే భువనగిరితో పాటు పలు జిల్లాలకు సాగు, తాగునీటి ప్రయోజనం కలిగేదని అన్నారు.గత ప్రభుత్వాలు ప్రాజెక్టుల విషయంలో ప్రాంతానికి తగిన న్యాయం చేయలేదని విమర్శించారు. నేటికీ నీటి కోసం ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే రాజకీయ పార్టీలు ప్రజలను ఓటర్లుగానే చూస్తున్నాయని, వారి అసలు సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం వర్షాల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని, రైతులు పంటల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో కరువు పరిస్థితులు రాకుండా సాగునీరు, తాగునీటి సమస్యలపై అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు కలిసి బలమైన ఉద్యమం చేపట్టాలని కోరారు. పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం సీపీఎం చేపట్టనున్న ఉద్యమానికి సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఏఐకేఎంఎస్ మద్దతు ఇస్తాయని ప్రకటించారు. బస్వాపురం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితులు. కాలభైరవ మాట్లాడుతూ.పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బస్వాపురం ప్రాజెక్టు కారణంగా భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రాజెక్టు బాధితులు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 4,291 ఎకరాల భూములు ప్రభావితమవుతున్నాయని తెలిపారు. బి.ఎన్.తిమ్మాపురం, చౌక్లతండా, లప్పునాయక్‌తండా గ్రామాలు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయని పేర్కొన్నారు. తాము 16 ఏళ్లుగా పరిహారం, పునరావాసం కోసం పోరాడుతున్నామని నిర్వాసితుల పక్షాన తెలిపారు. బి.ఎన్.తిమ్మాపురంలో 1,761 ఎకరాలకు గాను 1,400 ఎకరాలకే పరిహారం అందిందని, ఇంకా సుమారు రూ.140 కోట్లు బకాయి ఉన్నాయని చెప్పారు. కబ్జాలో ఉన్న భూములకు కూడా పరిహారం ఇస్తామని గతంలో అధికారులు హామీ ఇచ్చారని, వాటికి సంబంధించిన బకాయిలు కలిపితే సుమారు రూ.200 కోట్ల వరకు ఉన్నాయని తెలిపారు.

2016--17లో మార్కెట్ ధర ఎకరాకు రూ.25--30 లక్షలు ఉండగా, తమకు రూ.15 లక్షలే చెల్లించారని అన్నారు. 2019లో 18 ఏళ్లు నిండిన యువతకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. ఉపాధి కోసం గ్రామం విడిచి వెళ్లిన 79 కుటుంబాలకు కూడా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు.

పరిహారం, పునరావాస చర్యలు పూర్తయ్యే వరకు ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లవద్దని డిమాండ్ చేశారు. సొంత ఊరు, ఇళ్లు, పాఠశాలలు, జ్ఞాపకాలను వదులుకోవడం బాధగా ఉన్నప్పటికీ లక్షల ఎకరాలకు నీరు అందుతుందనే ఉద్దేశంతో త్యాగానికి సిద్ధమయ్యామని తెలిపారు. పార్టీలకు అతీతంగా నిర్వాసితుల సమస్యలకు మద్దతు ఇవ్వాలని కోరారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు కల్లూరి మల్లేశం దాసరి పాండు బూరుగు కృష్ణారెడ్డి బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్ర య్య రాచకొండ జనార్ధన్ కళ్లెపు అడువయ్య ఇక్కిరి సహదేవ్ గడ్డం నాగరాజు చిరబోయిన రాజయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి గౌడ్ సంగం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**కూకట్‌పల్లి, ఆగస్టు 18 (క్రైమ్ మిర్రర్) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి ఈస్ట్ కమాన్ వద్ద కూకట్‌పల్లి గౌడ్ సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 249వ డివిజన్ నాయకులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గొట్టిముక్కల జెశ్వంత్ రావు, బి. సంజీవ్ రావు, గుడెపు నాగరాజు, మేకల రమేష్, బి. జ్యోతి, కొండల్ రెడ్డి, టి. కృష్ణవేణి, గోవింద్ గౌడ్, గుండమల్ల రాజేంద్ర, మేకల మహేష్ బాబు, బచ్చాల రవి, అనిల్, కొమ్ము బాబు, శివ, వినయ్ గౌడ్, సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యం, పోరాట స్ఫూర్తి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కూకట్‌పల్లి గౌడ్ సంగం వారికి కాంగ్రెస్ పార్టీ 249వ డివిజన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, ఆగస్టు 18 (క్రైమ్ మిర్రర్) :** బహుజన రక్షకుడు, విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని మూసాపేట్ జనతా నగర్‌లో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అణచివేతకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం మరియు బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చూపిన పోరాట పటిమ, ఆత్మగౌరవ ప్రయాణం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, బాలరాజు గౌడ్, కర్క రవీందర్, అశోక్, గరిగె తుకారాం, ఇనుగంటి రాజు, సంతోష్, నవీన్, కిరణ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## కే బీ ఆర్ పార్క్ వన్-వేతో ట్రాఫిక్ ఫ్లో మెరుగుదల...

### లైఫ్ నైరోస్ జంక్షన్ వద్ద వాహనదారులకు ఉపశమనం.....



**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ ప్రతినిధి :** కే బీ ఆర్ పార్క్ పరిసరాల్లో వన్-వే ట్రాఫిక్ విధానం అమల్లోకి రావడంతో ట్రాఫిక్ నిర్వహణలో మార్పులు కనిపిస్తున్నాయి. హై-సిటీ ప్రాజెక్టు పనుల నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ఈ చర్యపై అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసులతో సమన్వయంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కూడా కీలక జంక్షన్లు, కనెక్టింగ్ రోడ్ల వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా లైఫ్ నైరోస్ జంక్షన్ వద్ద వాహనాల రాకపోకలను అధికారులు నిశితంగా గమనిస్తున్నారు.మాదాపూర్ ట్రాఫిక్ పోలీసుల ప్రాథమిక అంచనా ప్రకారం, సాధారణ రోజులతో పోలిస్తే హైదరాబాద్ నుంచి సైబరాబాద్ వైపు వచ్చే వాహనాల రద్దీలో సుమారు 20 నుంచి 30 శాతం వరకు తగ్గుదల నమోదైనట్లు అధికారులు తెలిపారు.దీంతో సైబరాబాద్ పరిధిలోని ప్రధాన మార్గాల్లో వాహనాల కదలిక సాఫీగా సాగుతున్నట్లు ట్రాఫిక్ అధికారులు వెల్లడించారు. వన్-వే విధానం కారణంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు కీలక జంక్షన్ల వద్ద వాహనాల నిలిచిపోవడాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కే బీ ఆర్ పార్క్ పరిసరాల్లో వన్-వే విధానం ఆగస్టు 18 నుంచి అమల్లోకి వచ్చింది. కొనసాగుతున్న ఫ్లైఓవర్, మల్టీ లెవల్ నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం, వాహనాల రాకపోకలకు అంతరాయం తగ్గించడం ఈ మార్పుల ప్రధాన ఉద్దేశ్యంగా పోలీసులు పేర్కొన్నారు.ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరాన్ని బట్టి మార్గాల్లో తగిన మార్పులు, నియంత్రణ చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. వాహనదారులు కొత్త వన్-వే మార్గాలను గమనించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు.

## బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు...!




**బాలానగర్, ఆగస్టు 18 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. బాలానగర్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్ అధ్వర్యంలో బాలానగర్ ప్రధాన రహదారి వద్ద ఉన్న పాపన్న గౌడ్ విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాలని సతీష్ గౌడ్, ఏ-బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య హాజరై పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బాలు బహుజన కల బృందం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహకుడు పులి శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..అణగారిన వర్గాల మధ్య నుంచి ఎదిగి, వారినే తన పోరాట శక్తిగా మలుచుకుని తెలంగాణ నేలపై స్వీయ పాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని కొనియాడారు. సుమారు మూడున్నర శతాబ్దాల క్రితమే సామాజిక అసమానతలు, దోపిడీ, ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజల



ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న ఒక వ్యక్తి మాత్రమే కాదని.. ఒక చారిత్రక తిరుగుబాటు.. సామాన్యుడి నుంచి నాయకుడిగా, యోధుడిగా, పాలకుడిగా ఎదిగి తన కాలంలోని అధికార వ్యవస్థను సవాలు చేసిన ప్రజా వీరుడుగా అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం నిబద్ధత, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కలిగి ప్రజా ప్రభుత్వాన్ని ముందుకు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్-మల్కాజ్గిరి అధికార ప్రతినిధి మధు మోహన్, టీడీపీ కార్యదర్శి చిలకూరి హరిచంద్, ఐఎన్టీయూసీ నాయకుడు కూన రవీందర్ గౌడ్, బీజేపీ బాలానగర్ అధ్యక్షుడు డా. కిరణ్, న్యాయ నిపుణులు ఎల్. ఎస్. రావు, ఏఎంఐఎమ్ నాయకుడు మహంకాళి శంకర్, కాంగ్రెస్ నాయకులు పులి శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, దండు రవి గౌడ్, మహిళా నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..



క్రైమ్ మిర్రర్ మియాపూర్ ప్రతినిధి : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆయన జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో "శ్రామిక శక్తి అవార్డు గ్రహీత" ఐఎన్టీయుసి రాష్ట్ర నాయకులు,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిసి కార్యదర్శి, జిహెచ్ఎంసి లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూపాపన్న గౌడ్ జీవితం ధైర్యానికి ప్రతీక ఆయన పోరాటం సమానత్వానికి స్ఫూర్తిగా ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరికీ ఆయన జీవితం మార్గదర్శకం అని అన్నారు.సామాన్య కుటుంబం నుంచి ఎదిగి, అన్యాయాన్ని ఎదురించి, ప్రజల హక్కులు మరియు స్వాభిమానం కోసం పోరాడిన పాపన్న గౌడ్ చరిత్ర తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం.పదవి కోసం కాదు ప్రజల కోసం పోరాటం. అధికారం కోసం కాదు సమానత్వం కోసం ఉద్యమం.స్వార్థం కోసం కాదు సమాజం కోసం సేవ. ఇదే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం మనకు అందించే గొప్ప సందేశం.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం మరియు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేద్దాం.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, బల్లింగ్ యాదగిరి గౌడ్, రమణ మూర్తి, సయ్యద్ గౌస్, ఓం ప్రకాష్ గౌడ్, రాచమల్ల నాగులు , కూన సత్యం గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్, యాదగిరి గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, కరుణాకర్ గౌడ్, ఇలియాస్ షరీఫ్, పల్లె మురళి గౌడ్, కావూరి ప్రసాద్, రవీందర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కృష్ణ గౌడ్, బాబుగౌడ్, సాయి కృష్ణ గౌడ్, ఏకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఎంఎస్ రాజు, నాగేశ్వరరావు, బాలకృష్ణ, గంగాల గణేష్ యాదవ్, తాండ్ర రామచందర్, రాములు గౌడ్, నర్సింహ గౌడ్, రాము, శ్రీ ఆనంద్ గౌడ్, సత్యనారాయణ, నర్సింగ్ రావు, లక్ష్మణ్ గుప్తా, శంకర్ గౌడ్, కృష్ణ, వెంకటేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, సత్య రెడ్డి, శంకర్, సుధాకర్, భాస్కర్ గౌడ్, వెంకటేష్, ముక్తార్, సాజిద్, విష్ణు, కృష్ణ , సత్యనారాయణ, శ్రీనివాస్ గుప్తా, రవి కుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూరు, భాగ్యలక్ష్మి, కల్పన ఏకాంత్ గౌడ్, అనిత, శేషరేఖ, శ్రీజ రెడ్డి, జయ, పార్వతి, నాజియా మరియు వివిధ కుల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# కుంగిన వంతెనపై అధికారుల నిర్లక్ష్యం

**పరిశీలనలు కాదు.. ప్రజలకు తక్షణ పరిష్కారం కావాలి**

**బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్**

బాలానగర్, ఆగస్టు 18 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, పట్టణ నగర్ డివిజన్ పరిధిలోగల నేతాజీ కాలనీ--శోభన కాలనీల మధ్య కాలువపై ఉన్న వంతెన కుంగిపోయి ప్రమాదకరంగా మారినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వంతెనకు ఆనుకుని భారీగా చెత్త పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. సుమారు పది రోజుల క్రితం మాజీ కార్పొరేటర్, ఏఈ అధికారులు అక్కడికి వచ్చి పరిస్థితిని పరిశీలించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కుంగిపోయిన వంతెనతో పాటు పేరుకుపోయిన చెత్త కారణంగా ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే అధికారులు స్పందించాలని కాంచి మహేందర్ డిమాండ్ చేశారు. అధికారులు వచ్చారు.. పరిశీలించారు.. వెళ్లిపోయారు. కానీ సమస్య మాత్రం అలాగే ఉంది. పరిశీలనలు, హామీలతో సమస్య పరిష్కారం కాదు. ప్రజలకు తక్షణమే శాశ్వత పరిష్కారం కల్పించాలి" అని ఆయన అన్నారు. ఫతేనగర్‌లో నెలకొన్న ఈ పరిస్థితిపై అధికారులు వెంటనే స్పందించి కుంగిపోయిన వంతెనకు మరమ్మతులు చేపట్టడంతో పాటు పేరుకుపోయిన చెత్తను తొలగించాలని కాంచి మహేందర్ కోరారు. "ఇదేనా మన ఫతేనగర్ పరిస్థితి?" అని ఆయన ప్రశ్నించారు.

## ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం విప్లవాత్మక పరిణామం

**ప్రజల శ్రమతో నిర్మితమైన రాజ్యంలో ప్రజలకే అధికారం ఉండాలనే పాపన్న సందేశం నేటికీ సజీవంగానే ఉంది**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లి, ఆగస్టు 18 (క్రైమ్ మిర్రర్) : గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ ల ఆహ్వానం మేరకు కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్, మూసాపేట్ లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అణగారిన వర్గాలు కేవలం పాలనను అనుసరించే ప్రజలు మాత్రమే కాదని అవసరమైతే తమ హక్కుల కోసం పోరాడగలరని, తమ నాయకత్వాన్ని తాము నిర్మించుకోగలరని పాపన్న తన జీవితంతో నిరూపించాడు అని అన్నారు. భూస్వాములు, దేశముఖ్ లు, జాగీర్దార్లు వంటి స్థానిక అధికార కేంద్రాల ఆధిపత్యం సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపేది అని ఈ పరిస్థితులను చూసిన పాపన్నలో తిరుగుబాటు భావం బలపడింది. అయితే తన అసంతృప్తిని వ్యక్తిగత పోరాటానికే పరిమితం చేయలేదు వివిధ సామాజిక వర్గాల ప్రజలను సమీకరించి ఒక శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించాడు. ప్రజల స్వయం పాలనకు ప్రతీకలు భారత చరిత్రలో రాజ్యాధికారం ప్రధానంగా వంశపారం పర్యంగా సంక్రమించిన కాలంలో, ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం విప్లవాత్మక పరిణామం. అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి బాటలు వేసిన పోరాటయోధుడు అని పాపన్న జీవితంలో మనకు కనిపించే గొప్ప గుణం- ఓటమిని అంతి మంగా భావించకపోవడం. ఆయన జయంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షుడు దెంది అరవింద్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, ఏఎంసీ డైరెక్టర్లు ఫణి కుమార్, సుధాకర్ రెడ్డి, భిక్షపతి గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షులు సతీష్ గౌడ్, కేబుల్ శ్రీను, రంగ మోహన్, నితీష్ గౌడ్, మణి గౌడ్, స్వరూప గౌడ్, పొన్నం రజిత గౌడ్, బచ్చు మల్లి, ప్రభాకర్, కిరణ్, పాండు ముదిరాజ్, శ్రీధర చారి, కళ్యాణ్ బాబు, దుర్గ ప్రసాద్, గౌడ సంఘ సభ్యులు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్వేద గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : పర్వేద గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామం లోని గౌడ సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్వేద గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ నేలపై పేదలు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడని అన్నారు. ఆయన చూపిన ధైర్యం, సాహసం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. సామాన్య ప్రజల కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. వార్డు నెంబర్ రవీందర్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాట యోధుడని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచించారు. సభ్యులు కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గ్రామంలో నిర్వహించడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఆయన చరిత్రను, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ముఖ్యంగా యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను, ఆయన పోరాట స్ఫూర్తిని నాయకులు, గ్రామ పెద్దలు కొనియాడారు. అనంతరం జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆయనకు ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గౌడ సంఘం సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న గౌడ్ మార్గం నేటి తరానికి మార్గదర్శకం

క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల : సర్వాయి పాపన్న చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు జై గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పు లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి కార్యక్రమాన్ని ప్రధాన కూడలిలో నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి స్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నేటి తరానికి రాజ్యాధికార చైతన్యం రగిలించిన ఆయనే అని సామాజిక న్యాయం అంటే అధికారంలో తగువాటా కల్పించడమే నని ఆత్మగౌరవంతో జీవించే హక్కు కల్పించడమేనని సర్వాయి పాపన్న గౌడ్ ను స్మరించుకోవడం అంటే కేవలం జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహించడం మాత్రమే కాదని ఆయన ఆశయాలు అర్థం చేసుకోవాలని ఆయన ఆత్మగౌరవాన్ని ఆచరణలో పెట్టాలని ఆయన ఐక్యతా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ ,బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ,చామకూరి వీరయ్య ,ముత్యాల భాస్కర్, పరిశె భరత్ ,బత్తిని శ్రీనివాస్ గౌడ్, బండి శ్రీనివాస్ బొల్లం అశోక్ యాదవ్, యరమాద శేఖర్ పోలగాని భరత్ గౌడ్, వద్దిగోని లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐటీ కళాశాలలో ఘనంగా యాంటీ ర్యాగింగ్ డే




గండిపేట(క్రైమ్ మిర్రర్): చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ), హైదరాబాద్‌లో యాంటీ ర్యాగింగ్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, కళాశాల ప్రాంగణంలో సురక్షితమైన, గౌరవప్రద మైన, స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో యాంటీ ర్యాగింగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ర్యాగింగ్ రహిత క్యాంపస్ ఆవశ్యకతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు మాట్లాడుతూ.. విద్యార్థులు పరస్పర గౌరవం, బాధ్యతాయుత ప్రవర్తన, సౌహార్దభావంతో మెలగాలని సూచించారు. ర్యాగింగ్‌కు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ప్రతి విద్యార్థికి సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డైరెక్టర్--స్టూడెంట్ అఫైర్స్ అండ్ ప్రోగ్రెషన్ ప్రొఫెసర్ బి. లింగారెడ్డి మాట్లాడుతూ.. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల విద్య, మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత జీవితంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండటంతో పాటు తమ సహ విద్యార్థులకు అండగా నిలిచి బాధ్యతాయుతమైన క్యాంపస్ సంస్కృతిని పెంపొందించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ర్యాగింగ్ నిర్మూలనపై వివిధ నినాదాలు, సందేశాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చారు. ర్యాగింగ్ రహిత క్యాంపస్‌ను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, వాలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు.

## ప్రధాన రహదారిపై పికప్/డ్రాప్ వద్దు....

**సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి....**




క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ ప్రతినిధి : రద్దీ సమయాల్లో ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రయాణికులు, క్యాబ్, ఆటో డ్రైవర్లు మరియు వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, ఐటీ కారిడార్‌లో వంటి రద్దీ ప్రాంతాల్లో రోడ్డుపై కొద్దిసేపు వాహనాలు ఆపడం వల్లే భారీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రధాన రహదారిపై పికప్/డ్రాప్ చేయవద్దని, నిర్దేశించిన పికప్/డ్రాప్ పాయింట్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగని సురక్షిత ప్రదేశాల్లోనే వాహనాలను ఆపాలని కోరారు. మీ 30 సెకన్లు... మరొకరి 30 నిమిషాల ఆలస్యం కాకూడదు!" అంటూ ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత హైదరాబాద్‌కు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పిలుపునిచ్చారు.

# ఆలయాన్ని సందర్శించిన ఖర్గే... శుద్ధికరణ పేరిట దళిత సమాజానికి తీవ్ర అవమానం

## మల్లికార్జున ఖర్గే కు జరిగిన అవమానకర ఘటనపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం

## ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 18 (క్రైమ్ మిర్రర్) :** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పట్ల జరిగిన అవమానకర ఘటనపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ధర్నా చేపట్టారు. టీపీసీసీ ఎస్సీ విభాగం ఛైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య ఆధ్వర్యంలో ఈ నిరసన ధర్నా నిర్వహించారు. ఎస్సీ డిపార్ట్‌మెంట్ కో-ఆర్డినేటర్ అర్లపల్లి రాజేందర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఇన్‌ఛార్జ్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జీవన్ జ్యోతి, జనరల్ సెక్రటరీ మురళి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి, డివిజన్



అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, సల్మాన్ రాజ్, కావలి బాల సాయి రామ్, కావలి శశికుమార్, కందుల బాబు, చెన్న శ్రీనివాస్, అరుణ్ కుమార్, చంద్రకళ, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ ఎం.డి. గఫార్, కుత్బుల్లాపూర్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. ఖయ్యూం, 127వ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఎం.డి. ఉస్మాన్, 281వ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇమ్రాన్, 281వ డివిజన్ అధ్యక్షుడు జలీల్ ఖాన్, అలాగే మాట్టె ప్రసన్న కుమార్, జల్ల శివకుమార్, బాబ్జీ కుమార్, యాదగిరి, కిరణ్ కుమార్, రవి, శామ్యూల్, పీటర్ తదితరులు కవ్వంపల్లి సత్యనారాయణ, కావలి చంద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తరాఖండ్‌లో మల్లికార్జున ఖర్గే ఒక ఆలయాన్ని సందర్శించిన అనంతరం.. అక్కడి వర్గాలు శుద్ధీకరణ పేరిట ఖర్గేకి, దళిత సమాజానికి తీవ్ర అవమానం కలిగించేలా వ్యవహరించారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ప్రభుత్వం తొక్కిపెడుతోందని ధ్వజమెత్తారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు: జిఎమ్ఆర్

## పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి

## సెప్టెంబర్‌లో పోచారం, లక్డారం సబ్‌స్టేషన్ల ప్రారంభం

## రూ.75 కోట్ల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష



**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 18:** అభివృద్ధి పనుల్లో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పటాన్‌చెరు నియోజక వర్గంలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో సుమారు రూ.75 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న పనులను సమీక్షించిన ఎమ్మెల్యే, ప్రతి పనికి గడువు నిర్ణయించి, ఆలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. టెండర్లు పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి కొత్త కాంట్రాక్టర్లతో పనులు చేపట్టాలని సూచించారు. పారిశుధ్యానికి ప్రాధాన్యం: అమీన్పూర్, పటాన్‌చెరు సర్కిళ్ల పరిధిలో పారిశుధ్య పరిస్థితులపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. చెత్త సేకరణ, తరలింపులో నిర్లక్ష్యం లేకుండా చూడాలని, శానిటేషన్ సిబ్బంది, డిప్యూటీ కమిషనర్లు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి వీధిలో వీధిదీపాలు: నూతన కాలనీలు, బస్తీల్లో వీధిదీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పనిచేయని లైట్లను మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేయాలన్నారు. మౌలిక వసతులకు ప్రాధాన్యం: నూతన కాలనీల్లో మంచినీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, యూజీడీ, పారిశుధ్య సదుపాయాలను కల్పించడంలో జాప్యం ఉండకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, యూజీడీ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్‌లో సబ్‌స్టేషన్లు: పటాన్‌చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం, లకడారం ప్రాంతాల్లో నిర్మించిన నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లను సెప్టెంబర్‌లో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పటాన్‌చెరు, అమీన్పూర్ సర్కిళ్ల పరిధిలో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. చేయూత పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలపై అర్హులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించినప్పుడే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు, డిప్యూటీ కమిషనర్లు, కమిషనర్లు, ఎంపిడిఓలు, విద్యుత్, నీటిపారుదల, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, విద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో రోడ్డు ప్రమాదం...

## ఇనార్బిట్ మాల్ వద్ద యువతి దుర్మరణం....



**క్రైమ్ మీరు మాదాపూర్ ప్రతినిధి :** ఇనార్బిట్ మాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 26 ఏళ్ల యువతి మృతి చెందింది. రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, 16.08.2026 మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇనార్బిట్ మాల్‌లోని లైఫ్‌స్టైల్ స్టోర్‌లో పనిచేస్తున్న భారతి ముఖి (26), తన సహోద్యోగి లిలిపూజా అశోక్ అలోన్ (26)తో కలిసి భోజనం చేసేందుకు ఐటీసీ కోహెనూర్‌కు వెళ్లారు. భోజనం అనంతరం ఇద్దరూ తిరిగి ఇనార్బిట్ మాల్ వైపు వస్తుండగా, మాల్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో TG-09-G-0666 నంబర్ గల కారు వేగంగా వచ్చి భారతి ముఖిని ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. కారు డ్రైవర్ సంజుష్ నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ప్రమాదంలో భారతి ముఖికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రికి చేరుకునే సమయానికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్రైమ్ నంబర్ 1238/2026, సెక్షన్ 106(1) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఆగస్టు 21న కోదుమూరు గ్రామంలో జరిగే ఎఐవైఫ్ జిల్లా మహాసభల, యువ ప్రదర్శనకు ఏర్పాట్లు సిద్ధం

## ముఖ్య అతిదులుగా హాజరుకాబోతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి యం.ఎల్.ఏ కూనంనేని, జాతీయ సమితి సభ్యులు భాగంహేమంతరావు

## మహాసభ, యువ ప్రదర్శనకు సర్వం ఏర్పాట్లు చేసిన ఆహ్వాన సంఘం ముస్తాబవుతున్న కొదుమూరు

## ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు వెల్లడి

## మహాసభ ఏర్పాట్లను పరిశీలించిన ఏఐవైఎఫ్ జిల్లా నాయకత్వం ఆహ్వాన సంఘం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆగస్టు 21న వామపక్ష అభ్యుదయ ఉద్యమాల కేంద్రం కోదుమూరు గ్రామంలో జరిగే ఏఐవైఎఫ్ జిల్లా 25వ మహాసభలకు, యువ ప్రదర్శనకు ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తుందని, ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి యం.ఎల్.ఏ కూనంనేని, జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు,జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి లు హాజరవుతున్నారని యువత పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలి అన్ని ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు వెల్లడించారు. స్థానిక మహాసభలు జరిగే కోదుమూరు



గ్రామంలోని మహాసభ హాల్ జ్యోతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను ఏఐవైఎఫ్ జిల్లా నాయకత్వం,ఆహ్వాన సంఘం పరిశీలించడం జరిగింది. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అబ్బూరి.మహేష్ అధ్యక్షన జ్యోతి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఏఐవైఎఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను అమలు గత కార్యక్రమాలను చేర్చించుకొని భవిష్యత్ పోరాటాల కర్తవ్యాల రూపకల్పనకు ఈ మహాసభ వేదిక కాబోతుందని, మహాసభ సందర్భంగా కోదుమూరు గ్రామంలో కామ్రేడ్ గాజుల వెంకన్న స్తూపం నుండి యువ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహాసభ యువజన మహా ప్రదర్శన జయప్రదానికై ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లను చేసి ఘనంగా నిర్వహించబోతుందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, మండల కార్యదర్శి భోళభాను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండల పరిధిలో నీ పైనంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376వ జయంతి సందర్భంగా వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల ఓ బి సి మోర్చా అధ్యక్షుడు పిట్టల సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలను, ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. ప్రజల కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, సూరేపల్లి జ్ఞానరత్నం, పురాణం దివాకర్, జెల్లా సురేష్, కొండా హర్షవర్ధన్, రావెళ్ళ మురళి, ముడు రమేష్, ఏపూరి సత్యనారాయణ, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లికి యథావిధిగా బస్సు నడపాలి

## ఉదయం 8 గంటల సర్వీసు పునరుద్ధరించాలి

## విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రయాణికుల ఇబ్బందులు పట్టించుకోవాలని ఆర్టీసీ అధికారులకు వినతి



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 18: మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8 గంటలకు నడిచే బస్సు సర్వీసును యథావిధిగా కొనసాగించాలని కోరుతూ ప్రయాణికులు మంగళవారం ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కొన్నేళ్లుగా ఉదయం 8 గంటలకు నడుస్తున్న బస్సును ఇటీవల 8.30 గంటలకు మార్చడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఉదయం 8 గంటలకే బస్సు నడిపితే మండల పరిధిలోని వివిధ ప్రాంతాలకు సకాలంలో చేరుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలిగేలా బస్సు వేళలను మార్చడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అడవిదేవులపల్లి నుంచి మిర్యాలగూడకు సాయంత్రం 4.20 గంటల వరకు బస్సు సర్వీసును కొనసాగించాలని కోరారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మార్పులను ఉపసంహరించి, పాత వేళల్లోనే సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను విజ్ఞప్తి చేశారు.

# మదీనాగూడ లో ప్రమాద బాధితుడికి కాంగ్రెస్ నేత మిరియాల ప్రీతమ్ ఆర్థిక సాయం.....



క్రైమ్ మిర్రర్ మదీనాగూడ ప్రతినిధి : మదీనాగూడ డివిజన్‌లో ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి జారిపడి గాయపడిన దినేష్ ను కాంగ్రెస్ నేత మిరియాల ప్రీతమ్ పరామర్శించారు. ప్రస్తుతం దినేష్ ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మిరియాల ప్రీతమ్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చికిత్సకు ఇబ్బంది పడుతున్న బాధితుడి కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు. “ఆపదలో ఉన్న మీ కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటాం” అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి, మనోజ్, అంజి, త్రిలోచన్, జమీర్‌లి తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా.. భవిష్యత్తు వైపు అడుగులు

## మర్రిగూడ హై స్కూల్ లో మత్తుపదార్థాల వ్యతిరేక జాతీయ ప్రతిజ్ఞ.. విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ దూది రాజు



**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** మత్తుపదార్థాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని, విద్యార్థులు చిన్న వయసు నుంచే వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని నాంపల్లి సీఐ దూది రాజు సూచించారు. మత్తుపదార్థాల వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై అవగాహన పెంచి, వారిని మత్తు మహమ్మారికి దూరంగా ఉంచే లక్ష్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. మర్రిగూడలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా, మత్తుపదార్థాల వ్యతిరేక జాతీయ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ దూది రాజుతో పాటు మర్రిగూడ ఎస్ఐ రాంబాబు హాజరై విద్యార్థులతో మాట్లాడారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, యువతపై వాటి ప్రభావం, డ్రగ్స్‌కు బానిసైన తర్వాత ఎదురయ్యే సమస్యలను విద్యార్థులకు వివరించారు.

**యువతే దేశ భవిష్యత్తు..ఆకర్షణకు లోనుకావద్దు**

ఈ సందర్భంగా సీఐ దూది రాజు మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది జీవితానికి బలమైన పునాది వేసుకునే సమయమని అన్నారు. ఈ దశలో చెడు అలవాట్లకు లోనైతే చదువు, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, భవిష్యత్ లక్ష్యాలు అన్నీ దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా మత్తుపదార్థాలకు ఒకసారి అలవాటు పడితే, దాని నుంచి బయటపడటం కష్టంగా మారుతుందని, అందువల్ల మొదటి నుంచే వాటికి దూరంగా ఉండటం ఉత్తమమని సూచించారు. డ్రగ్స్ కేవలం ఒక వ్యక్తిని మాత్రమే ప్రభావితం చేసే సమస్య కాదని, దాని ప్రభావం కుటుంబం మొత్తం మీద పడుతుందని సీఐ దూది రాజు వివరించారు. మత్తు పదార్థాల వినియోగం కారణంగా ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు, నేర ప్రవృత్తి వంటి అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ చుట్టూ ఎవరైనా మత్తుపదార్థాల వినియోగానికి ప్రోత్సహించినా, వాటిని అందించేందుకు ప్రయత్నించినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్నేహితుల ఒత్తిడి, సరదా పేరుతో ప్రారంభమయ్యే చెడు అలవాట్లు క్రమంగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని సీఐ దూది రాజు హెచ్చరించారు. 'ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమవుతుంది' అనే ఆలోచనతో మత్తుపదార్థాల వైపు వెళ్లకూడదని విద్యార్థులకు హితవు పలికారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధన కోసం కష్టపడాలని, చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు. పోలీసుల బాధ్యత కేవలం నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడమే కాదని, నేరాలు జరగకుండా ముందస్తు అవగాహన కల్పించడం కూడా తమ బాధ్యతలో భాగమేనని సీఐ దూది రాజు పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై, అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించవచ్చని అన్నారు.

**ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకం**

విద్యార్థుల ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పులు కనిపించినప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని సీఐ సూచించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి ఆలోచనలు, స్నేహితుల వర్గం, రోజువారీ కార్యకలాపాలను గమనించడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించవచ్చన్నారు. మత్తుపదార్థాల వ్యతిరేక పోరాటంలో పోలీసులతో పాటు విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యువతను మత్తుకు దూరంగా ఉంచి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

**మత్తుకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ**

అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని జాతీయ ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి మాదకద్రవ్యాలను వినియోగించబోమని, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉంచేందుకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ఈ ప్రతిజ్ఞను కేవలం కార్యక్రమానికి పరిమితం చేయకుండా, తమ జీవితంలోనూ పాటించాలని సీఐ దూది రాజు సూచించారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉండటమే కాకుండా, తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు, పరిచయస్తులను కూడా వాటి బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కల్పించాలని కోరారు. మత్తురహిత సమాజ నిర్మాణం ఒక్కరోజులో సాధ్యమయ్యేది కాదని, నిరంతర అవగాహన, సమష్టి కృషితోనే సాధ్యమవుతుందని సీఐ దూది రాజు స్పష్టం చేశారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తే భవిష్యత్‌లో మత్తుపదార్థాల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జెడ్పీహెచ్ఎస్ మర్రిగూడ విద్యార్థుల్లో మత్తుపదార్థాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానం, మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలనే సందేశాన్ని అందించారు.



## వైభవంగా శ్రీ స్థంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి గిరిప్రదక్షిణ మహోత్సవం

### స్వాతి నక్షత్రం సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం ఖమ్మంలో నిర్వహించిన శ్రీ స్థంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి గిరిప్రదక్షిణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి ఆశీస్సులు పొందేందుకు ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. మంగళవాయిద్యాలు, భక్తి నామస్మరణలు, కాషాయ పతాకాలతో సాగిన గిరిప్రదక్షిణలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గిరిప్రదక్షిణలో భాగంగా స్వామివారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఊరేగిస్తూ భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ, పూజలు నిర్వహిస్తూ, భక్తి భావంతో గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన పరిసరాలు, గిరిప్రదక్షిణ మార్గం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, సేవా సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జగన్మోహనరావు, ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, అర్చకులు నరహరి నరసింహాచార్యులు, శ్రీనివాసాచార్యులు, రామకృష్ణాచార్యులు, రెనొవేషన్ సభ్యులు చిన్ని మధుసూధన రావు,కర్నాటి రాధిక, చల్లా మధుసూధన్ రావు, మందడపు సాయి వెంకటకృష్ణ, కొల్లా నాగేందర్, చారుగుండ్ల రవికుమార్ తదితరులు మరియు భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతోత్సవాలు...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** పెగడపల్లి మండల కేంద్రంలో మండల గౌడ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో క్షేత్రియుడే కత్తి పట్టాలన్న సూత్రాన్ని మార్చిన మహా యోధుడు,బహుజన విప్లవ వీరుడు,గోల్కొండ మహారాజ్ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పెగడపల్లి మండల గౌడ సంఘం సభ్యులు.ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాముల గౌడ్,మండల గౌడ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు నాగుల రాజశేఖర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి,లోక మల్లారెడ్డి, ముంజ మధు గౌడ్, చంద్రశేఖర్,గంగాధర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,బొమ్మిన స్వామి, ఆనందం,నరేందర్ రెడ్డి,సాయిని రవీందర్,ప్రభాకర్ గౌడ్, తిరుపతినాయక్,రహీం,శ్రీనివాస్ గౌడ్,కరుణాకర్ రెడ్డి, ఎలకటూరి రవి,రమేష్ నాయక్,అజయ్,బాలుసాని కిషన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,మొశీడయ్య గౌడ్,లచ్చ గౌడ్,మల్లేశం గౌడ్,ముని గౌడ్,శ్రీను గౌడ్,రాజు గౌడ్,భాస్కర్ గౌడ్,శంకర్ గౌడ్,రవి గౌడ్,బాబు, ఎల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.

## తెలంగాణలో నంబర్ 1 కార్పొరేషన్ గా నల్లగొండను చేస్తా : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### నల్లగొండ పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నల్లగొండ జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** నల్గొండ పట్టణంలో సిసి రోడ్లు, డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, తాగునీరు, విద్యుత్, పార్కులు ఇలా అన్ని సదుపాయాలను కల్పించి సమస్యలు లేని పట్టణంగా, తెలంగాణలోనే నంబర్ వన్ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్లో 23 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజ చేశారు.ముందుగా మంత్రి 3 వ డివిజన్లో షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీ నుండి శేషమ్మ గూడెం మీదుగా, అద్దంకి రహదారి వరకు 9 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పానగల్ సమీపంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి డీఈఓ కార్యాలయం వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర వన్ టైం ఇంప్రూవ్మెంట్ కింద 14.45 కోట్ల రూపాయల తో చేపట్టనున్న రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.

## ఇంజక్షన్ వికటించిం గృహిణి మృతి

### ఆర్ఎంపీ వైద్యుడు పరారీలో ఉన్నట్లు కుటుంబ సభ్యుల ఆరోపణ..

### జాయ్ ఆసుపత్రి ఎదుట ఆందోళన




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఆర్ఎంపీ వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ అనంతరం ఆరోగ్యం విషమించి గృహిణి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. కార్వాన్ వడ్డెర బస్తీకి చెందిన దినసరి కూలీ శ్రీలత (30), భర్త తిరుపతి, మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చికిత్సలో నిర్లక్ష్యం జరిగిందంటూ అత్తాపూర్‌లోని జాయ్ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీలతకు జ్వరం రావడంతో శుక్రవారం వడ్డెర బస్తీలోని ఆర్ఎంపీ వైద్యుడు అశోక్‌ను సంప్రదించింది. ఆమెను పరీక్షించిన అనంతరం అశోక్ నడుము వెనుక భాగంలో ఇంజక్షన్ ఇచ్చి ఇంటికి పంపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే మరుసటి రోజు నుంచి శ్రీలత కాళ్లకు వాపు రావడంతో పాటు నొప్పులు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. ఆదివారం నాటికి కాళ్ల వాపు మరింత పెరిగి, నొప్పులు తీవ్రం కావడంతో సోమవారం ఉదయం ఆమె తిరిగి అశోక్ వద్దకు వెళ్లినట్లు తెలిపారు. శ్రీలత పరిస్థితిని గమనించిన అశోక్ వెంటనే ఆటోను ఏర్పాటు చేసి అత్తాపూర్ పిల్లర్ నంబర్ 146 సమీపంలోని జాయ్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. ఆసుపత్రిలో చేర్పించే సమయంలో రూ.10 వేల డిపాజిట్ చెల్లించినట్లు తెలిపారు. జాయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీలత ఆరోగ్య పరిస్థితి క్రమంగా విషమించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఆమె మృతి చెందినట్లు చెప్పారు.శ్రీలత ఆరోగ్య పరిస్థితి విషమించిన విషయం ముందుగానే తెలుసుకున్న ఆర్ఎంపీ వైద్యుడు అశోక్ ఆసుపత్రి నుంచి వెళ్లిపోయి పరారయ్యాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. సకాలంలో సరైన వైద్యం అందించకపోవడం వల్లే శ్రీలత మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు జాయ్ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. శ్రీలత మృతికి అసలు కారణాలను వెల్లడించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒకవైపు ఆర్ఎంపీ వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ అనంతరం ఆరోగ్యం విషమించిందన్న కుటుంబ సభ్యుల ఆరోపణలు, మరోవైపు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాల్సి ఉంది. వైద్యపరమైన నివేదికలు, చికిత్స వివరాలు, ఇతర ఆధారాల ఆధారంగా శ్రీలత మృతికి అసలు కారణం స్పష్టమయ్యే అవకాశం ఉంది.



## చిన్న గోల్కొండ సహకార సంఘంలో రూ.11 కోట్ల అవకతవకలపై విచారణ జరపాలి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో గత సుమారు 15 ఏళ్లుగా జరిగినట్లు ఆరోపిస్తున్న రూ.11 కోట్ల అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని స్థానిక నాయకులు, బాధితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిని కలిశారు. చిన్న గోల్కొండ సహకార సంఘంలో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న ఆర్థిక అవకతవకలపై సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, డబ్బులు నష్టపోయిన పేద, మధ్యతరగతి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గత 15 సంవత్సరాలుగా సహకార సంఘంలో భారీ మొత్తంలో అవకతవకలు జరిగినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. సుమారు రూ.11 కోట్ల మేర నిధుల విషయంలో అక్రమాలు జరిగాయని పేర్కొంటూ, ఈ వ్యవహారంలో బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సహకార సంఘంపై సమగ్ర ఆడిట్ నిర్వహించడంతో పాటు ఆర్థిక లావాదేవీలు, రికార్డులు, ఖాతాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని నాయకులు కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన బాధితులు తమ డబ్బులు కోల్పోయి ఇబ్బందులు పడుతున్నందున, విచారణను వేగవంతం చేసి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. అవకతవకలు నిజమని విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, బాధితులకు నష్టపోయిన మొత్తాన్ని తిరిగి అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, అంజయ్యగౌడ్, రామ్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, రాజు తదితరులు, బాధితులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని భార్గవికి ఆర్థిక సాయం.. చదువుకు అండగా మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఆర్థిక ఇబ్బందులతో ఉన్న పేద విద్యార్థిని ఉన్నత విద్యకు మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అండగా నిలిచారు. కాలేజీ ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థిని భార్గవికి ఆర్థిక సహాయం అందించారు. మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన భార్గవి ప్రస్తుతం ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో కాలేజీ ఫీజు చెల్లించడం కష్టంగా మారింది. దీంతో తన విద్యాభ్యాసం కొనసాగించేందుకు ఆర్థిక సాయం కోరుతూ ఆమె మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిని సంప్రదించింది. విద్యార్థిని పరిస్థితిని తెలుసుకున్న రామకృష్ణారెడ్డి స్పందించి, ఆమె చదువుకు ఆటంకం కలగకుండా కాలేజీ ఫీజు కోసం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ పేద విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. పేద విద్యార్థుల చదువుకు అండగా నిలిచి, వారి భవిష్యత్తుకు తోడ్పాటు అందించడం అభినందనీయమని స్థానికులు రామకృష్ణారెడ్డిని అభినందించారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్

# నిధులు విడుదల చేయాలి

గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.10,814 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ డిమాండ్ చేశారు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో నిధులు అందలేదని విమర్శించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఆ భారాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులపై మోపడం అన్యాయమన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తాలను విద్యార్థుల నుంచి బలవంతంగా వసూలు చేయడం సరికాదన్నారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో కొన్ని కళాశాలలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, టీసీలు, మెమోలు, ఇతర విద్యా పత్రాలను తమ వద్ద ఉంచుకుని విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని విద్యార్థుల విద్యా సర్టిఫికెట్లను ఎలాంటి షరతులు లేకుండా అందించేలా




చర్యలు తీసుకోవాలని ప్రణయ్ కోరారు. విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తమ చదువులను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల చదువును ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని, ప్రైవేట్ కళాశాలల ఆర్థిక ప్రయోజనాల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయకూడదని అన్నారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్




నిధులు విడుదలయ్యేలా శాశ్వతమైన నిధుల విడుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ప్రణయ్ స్పష్టం చేశారు. పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు తనిష్క్, అభినవ్, రుద్రాక్ష, సాయి హర్ష, నిహారిక, రామ్‌చరణ్, తరుణ్, రాజేష్, విష్ణువర్ధన్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## రేడియల్ రోడ్డు భూ బాధితులకు న్యాయం చేయాలి

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం కోసం కొనసాగుతున్న భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని స్థానిక నాయకులు, భూ బాధితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. శంషాబాద్--కొడంగల్ రేడియల్ రోడ్డు నిర్మాణం కోసం రామాంజపూర్‌తో పాటు పలు గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారం సరిపోవడం లేదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పరిహారంపై పునరాలోచన చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయాన్ని స్థానిక కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఈ అంశంపై చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో చర్చించారు. అనంతరం ఆయనతో కలిసి భూ బాధిత రైతులకు అండగా నిలిచి కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రేడియల్ రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న కుటుంబాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, ప్రస్తుత భూవిలువలు, రైతుల అభిప్రాయాలను పరిశీలించి నష్టపరిహారాన్ని పునఃపరిశీలించాలని కోరారు. భూములు కోల్పోయే రైతులు నష్టపోకుండా న్యాయమైన పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను అధికారులు సానుకూలంగా పరిశీలించి తగిన న్యాయం చేయాలని నాయకులు కోరారు. రోడ్డు అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో భూములు కోల్పోయే రైతులకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్, మాజీ సర్పంచ్‌లు చంద్రయ్య, వెంకటయ్య, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్, నర్సింగ్‌రావు, భాగీరెడ్డి, వెంకటేష్‌తో పాటు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, యువకులు, భూ బాధిత రైతులు పాల్గొన్నారు.



## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి పోలీసుల కస్టడీలో

గండిపేట(క్రైమ్ మిర్రర్): ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని అత్తాపూర్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం పోలీసులు ఆయనను నేరుగా అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. పోలీసుల సమాచారం మేరకు.. ఉదయ్ కృష్ణారెడ్డిని రెండు రోజులపాటు అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విచారించనున్నారు. కేసుకు సంబంధించిన పలు అంశాలపై ఆయన నుంచి వివరాలు సేకరించనున్నట్లు తెలుస్తోంది. వైద్య పరీక్షల అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావడంతో అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిసరాల్లో కొంతకాలం ఉత్కంఠ నెలకొంది. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు కీలక అంశాలపై విచారణ కొనసాగిస్తున్నారు. విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## మద్యం మత్తులో కార్మికుల మధ్య ఘర్షణ..

### యువకుడి దారుణ హత్య



గండిపేట(క్రైమ్ మిర్రర్): మద్యం సేవిస్తూ కార్మికుల మధ్య జరిగిన ఘర్షణ ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడలో రివర్స్ స్కైప్ విల్లాల నిర్మాణ సముదాయం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. నిర్మాణ పనుల్లో పనిచేస్తున్న కార్మికులు అక్కడే మద్యం సేవిస్తుండగా వారి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో ఓ కార్మికుడు పక్కనే ఉన్న ఇనుప రాడ్‌తో అనికేత్ (24) అనే కార్మికుడి మెడపై బలంగా దాడి చేశాడు. తీవ్ర గాయాలైన అనికేత్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు కారణం, నిందితుడి వివరాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

### లారీ సీజ్.. 291.39 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 18: పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని హత్నూర పోలీసులు పట్టుకున్నారు. దౌల్తాబాద్ గ్రామంలో మంగళవారం ఉదయం 10:30 గంటల సమయంలో పిడిఎస్ బియ్యాన్ని లారీ నంబర్ వీఎ 26 ాఋ 3357లో అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి, అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 572 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టుబడింది. ఇందులో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ కలిపి ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 291.39 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించగా, దాని అంచనా విలువ రూ.5,24,700గా అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై హత్నూర మండల పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ కొండ్రు అనూప్ దేవానంద్ ఫిర్యాదు మేరకు హత్నూర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. లారీ డ్రైవర్ మహారాష్ట్రకు చెందిన రాజారాం కొండేవాడ్, బియ్యం యజమాని వెంకీ రాథోడ్‌లను నిందితులుగా పేర్కొన్నారు. నిందితులపై బీఎన్ఎస్ సెక్షన్ 318(4), అత్యవసర వస్తువుల చట్టం సెక్షన్ 7 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## ఇందిరానగర్ బస్తీ విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



గండిపేట(క్రైమ్ మిర్రర్): జీహెచ్ఎంసీ 123వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ బస్తీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బస్తీ వాసులు విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ మేరకు బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఎస్ఈ, డీఈ రత్నాకర్, ఏఈ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఇందిరానగర్ బస్తీలో సుమారు 400 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అయితే సరైన విద్యుత్ సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక నాయకులు తెలిపారు. బస్తీ బాట కార్యక్రమంలో స్థానిక నాయకుడు హరీష్ గౌడ్ విద్యుత్ సమస్యలను ఏఈ రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన ఏఈ రమేష్ వాటిని ఏడీఈ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎస్ఈ రత్నాకర్ స్పందించి సమస్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్తీలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, ప్రజలకు మెరుగైన విద్యుత్ సదుపాయాలు కల్పించాలని బస్తీ వాసులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లక్ష్మణ్, శివకుమార్‌తో పాటు పలువురు బస్తీ వాసులు పాల్గొన్నారు.


## ఓటరు జాబితాపై సందేహాలు..

### శివాజీనగర్‌లో బీఆర్ఎస్ సహాయ శిబిరం



గండిపేట(క్రైమ్ మిర్రర్): మణికొండ, నెక్నంపూర్ డివిజన్ల ప్రజల సౌకర్యార్థం ఓటరు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా బీఆర్ఎస్ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం శివాజీనగర్ కమ్యూనిటీ హాల్ వద్ద సహాయ శిబిరం ఏర్పాటు చేశారు. కొత్తగా వచ్చిన ఓటరు జాబితాల్లో పేర్లు నమోదయ్యాయా? లేదా? పోలింగ్ కేంద్రాలు మారాయా? అనే సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఎస్ఐఆర్‌కు ముందు మణికొండ, నెక్నంపూర్ డివిజన్ల పరిధిలో 56 పోలింగ్ స్టేషన్లు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 51కి తగ్గిందని స్థానిక నాయకులు తెలిపారు. సవరణలో భాగంగా విడుదలైన కొత్త ఓటరు జాబితాల్లో తమ పేర్లు, కుటుంబ సభ్యుల ఓటు వివరాలను తెలుసుకునేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలివచ్చారు. పోలింగ్ కేంద్రాల వారీగా అందుబాటులో ఉంచిన ఓటరు జాబితా ప్రతులను పరిశీలిస్తూ కుటుంబ సభ్యులందరి పేర్లు ఉన్నాయా? ఏ పోలింగ్ కేంద్రంలో నమోదయ్యాయి? అనే వివరాలను ప్రజలు తెలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు స్థానికులు శిబిరానికి వచ్చి తమ ఓటు వివరాలను పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో కాకుండా వేర్వేరు కేంద్రాల్లో నమోదవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరి పేర్లు జాబితాలో కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరాలు తెలియజేస్తూ, ఓటరు జాబితాలో పేరు లేకపోయిన వారికి తదుపరి ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు నోటీసులు అందించే అవకాశం ఉందని తెలిపారు. అధికారుల సూచనల మేరకు అవసరమైన ఆధారాలు సమర్పించడం ద్వారా ఓటు హక్కుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని ప్రజలకు సూచించారు. ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, పోలింగ్ కేంద్రం తదితర వివరాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. ఈ సహాయ శిబిరంలో బీఆర్ఎస్ నాయకులు అందె లక్ష్మణ్‌రావు, సుమనలిని, ఏర్పుల శ్రీకాంత్, జైరామ్, రవి తదితరులు పాల్గొని స్థానికులకు ఓటరు జాబితాపై వివరాలు అందించారు. శిబిరం ద్వారా తమ సందేహాలు నివృత్తి కావడంతో పలువురు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవాలి..



### రోడ్డు విస్తరణ చేపట్టాలి

గండిపేట(క్రైమ్ మిర్రర్): బండ్లగూడ--కిస్మత్‌పూర్ రోడ్డులో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లిన ఘటనపై తెలంగాణ రక్షణ సేన నాయకులు స్పందించారు. ప్రమాదానికి ప్రధాన కారణాల్లో రహదారి ఇరుకుగా ఉండటం, రోడ్డు విస్తరణ పనులు పెండింగ్‌లో ఉండటమేనని పేర్కొంటూ జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. బండ్లగూడ నుంచి కిస్మత్‌పూర్ వైపు వెళ్లే రహదారిలో సరస్వతి విద్యాపీఠం పాఠశాల సమీపంలో జరిగిన ప్రమాదంలో రమేష్‌రెడ్డి మృతి చెందగా, ఆయన కుమారుడు తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లినట్లు నాయకులు తెలిపారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలాకాలంగా రోడ్డు విస్తరణ ప్రతిపాదన పెండింగ్‌లో ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని నాయకులు ఆరోపించారు. రహదారి ఇరుకుగా ఉండటంతో నిత్యం వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటమే కాకుండా ప్రమాదాల ముప్పు పెరుగుతోందని తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి బండ్లగూడ--కిస్మత్‌పూర్ రోడ్డు విస్తరణ పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయే కుటుంబాలకు న్యాయబద్ధమైన నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే ప్రమాదంలో మృతి చెందిన రమేష్‌రెడ్డి కుటుంబాన్ని, తీవ్రంగా గాయపడిన ఆయన కుమారుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రక్షణ సేన నాయకులు నీరుడు సర్వేష్ ముదిరాజ్‌తో పాటు పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. రోడ్డు విస్తరణ విషయంలో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ ధ్వజం



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. సీపీఐ రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య బస్సు యాత్ర రాజేంద్రనగర్ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన రాజేంద్రనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ కూడలి వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో, నిరుద్యోగ యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, పింఛన్ల పెంపును పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిస్తూ, ఆగస్టు 21న అబ్దుల్లాపూర్ మెట్ భూపోరాట కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, పానుగంటి పర్వతాలు, బుద్ధుల జంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్ ప్రభులింగం, ఎమ్ ఏ రియాజ్, శ్రీదేవి, దత్తు నాయక్, విద్యార్థి నాయకులు గార క్రాంతి, ఎస్ వంశీ వర్ధన్ రెడ్డి, సుధాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కన్యగారి లక్ష్మి, సహాయ కార్యదర్శి జె విజయనంద్ గౌడ్, జి సత్యం, మునేశ్వరి, జె సదానంద గౌడ్, సీహెచ్ నర్సిరెడ్డి, మనోజ్ కుమార్, పాండు, కృష్ణ, శ్రీరాములు, శ్రీనివాస్, జంగయ్య, వాణి, మౌనిక, జ్యోతి, బుజ్జి, పద్మ, కైలాసమ్మ, జిల్లాని, గంగారం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ప్రతిభకు డీఈఓ ప్రశంసలు.. మైలార్‌దేవ్‌పల్లి పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ



గండిపేట(క్రైమ్ మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని పీఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యాబోధన, తరగతి గదుల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. పీఎస్ మైలార్‌దేవ్‌పల్లి పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులతో డీఈఓ వెంకటేశ్వర్లు స్వయంగా పాఠాలు చెప్పించారు. చదవడం, గణిత సమస్యలను పరిష్కరించడంపై విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు చక్కగా స్పందించడంపై ఆయన అభినందించారు. అయితే కొందరు విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేకపోవడాన్ని గుర్తించి, అలాంటి విద్యార్థులను టీచర్ సపోర్టెడ్ గ్రూపులుగా ఏర్పాటు చేసి ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్‌లోని తరగతి గదులను పరిశీలించిన డీఈఓ.. హిందీ, సోషల్ తదితర తరగతులను అబ్జర్వ్ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం మాత్రమే కాకుండా విషయాలను అర్థం చేసుకుని నేర్చుకునే సామర్థ్యం పెంపొందించాలని డీఈఓ సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే విద్యా వ్యవస్థ ప్రధాన లక్ష్యంగా ఉండాలని తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను కూడా డీఈఓ ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో ఓ విద్యార్థిని వంద పద్యాలను చక్కగా చెప్పి డీఈఓను ఆకట్టుకుంది. అలాగే కెమిస్ట్రీలో మూలకాల వర్గీకరణ పట్టికలోని ఎలిమెంట్లను వరుసగా వివరించిన మరో విద్యార్థినిని డీఈఓ అభినందించారు. 6వ తరగతికి చెందిన ఓ విద్యార్థిని చక్కని కథను డీఈఓకు వినిపించగా, విద్యార్థుల ప్రతిభ, ఆలోచనా విధానం, ఆసక్తిని ఆయన ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, జవహర్‌లాల్ ప్రైమరీ ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్‌తో పాటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్-నినో ప్రభావంతో ఆరుతడి పంటల సాగుపై రైతులకు శిక్షణ



**క్రైమ్ మిర్రర్ షాబాద్:** ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగు, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు షాబాద్ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం స్వల్పకాలిక, ఆరుతడి పంటలైన కందులు, పెసర, మినుముతో పాటు కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీ వంటి నానో ఎరువులను శాస్త్రీయ పద్ధతిలో, సూచించిన మోతాదులో పిచికారీ చేయడం ద్వారా పంటల ఎదుగుదల మెరుగుపడటంతో పాటు ఎరువుల ఖర్చులు తగ్గుతాయని వివరించారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుమోహన్, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్ కుమార్, సుధీర్, చేవెళ్ల ఏడీఏ సురేష్ బాబు, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శేఖర్ రెడ్డి, ఏఓ విజయ్ చంద్ర, సర్పంచులు అశోక్, ప్రభాకర్ రెడ్డి, నవనీత స్వామి, సందీప్, శాంతమ్మ యాదయ్యతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక లకారం ట్యాశీక్ బండ్ వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం బడుగు--బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం సామాజిక న్యాయం ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి జ్యోతి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి జానయ్య నాయకులు అమరగాని వెంకన్న గౌడ్ కత్తి నెహ్రూ గౌడ్ పోలంపల్లి నాగరాజు గౌడ్ బండి నాగేశ్వరరావు గౌడ్ గజ్జెల్లి వెంకన్న నూతి సత్యనారాయణ గౌడ్ వూడుగు శ్రీనివాస్ గౌడ్ బొలిగాని శ్రీనివాస్ గౌడ్ బిచ్చాల తిరుమలరావుగౌడ్ మారగాని సుదర్శన్ గౌడ్ బెల్లంకొండ శరత్ గౌడ్ మూడు ముంతల గంగరాజు గౌడ్ కొమిలి శ్రీనివాస్ గౌడ్ జి శ్రీనివాసరావు మార్కం లింగయ్య గౌడ్ దాసరి శ్రీరాములు గౌడ్ అల్లిక అంజయ్య పగడాల నాగరాజు గుడిద శ్రీనివాస్ వట్టికూటి ఉమాదేవి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు రుద్ర ప్రదీప్ మొక్క శేఖర్ గౌడ్ షేక్ షకీనా బిసి కుల సంఘ నాయకులు వెనుకబడిన తరగతుల కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణకు కౌన్సిలర్ కాటం రాజు ప్రత్యేక చర్యలు

### మున్సిపల్ సిబ్బందితో కలిసి 2వ వార్డులో దోమల మందు పిచికారీ



**కోదాడ ఆగస్టు 18 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ పట్టణంలోని 2వ వార్డులో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వార్డు కౌన్సిలర్ కాటంరాజు మున్సిపాలిటీ సిబ్బంది దగ్గరుండి దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని ప్రధాన వీధులు, నివాస ప్రాంతాలు, దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందే ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బందితో కలిసి దోమల మందును పిచికారీ చేయించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కాటంరాజు మాట్లాడుతూ వార్డులో పారిశుద్ధ్యానికి, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, దోమల బెడద లేకుండా అవసరమైన ప్రాంతాల్లో క్రమం తప్పకుండా మందు పిచికారీ చేయిస్తామని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ సిబ్బంది కూడా ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ, దోమల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ఘనంగా సర్దార్ సార్వయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల చౌడపూర్ మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలు ఇప్పాయిపల్లి ముజాహిద్పూర్ బండవెల్లికిచర్ల తదితర గ్రామాలలో గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నాయకుడు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్యుడుగా పుట్టి ఆధిపత్య వ్యవస్థపై తిరుగుబాటుతో బహుజన రాజ్యాధికారానికి బాటలు వేసిన యోధుడు అని ఆయన 1650 ఆగస్టు 18న ఖిలాషాపూర్ లో సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన తన స్నేహితులతో సైన్యాన్ని ఏర్పాటు చేసి 12,000 మంది గేరిలా సైన్యాన్ని తీర్చిదిద్దాడని సూచించారు. గోల్కొండ భువనగిరి వరంగల్ ఫోటోలను స్వాధీనం చేసుకుని మొగల్ చక్రవర్తులను వనికించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణ, ఇప్పాయిపల్లి గౌడ సంఘం అధ్యక్షులు జంగం మల్లయ్య, గౌడ సంఘం అధ్యక్షులు పశుల మధు, ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు, ఇప్పాయిపల్లి మాజీ సర్పంచ్ బాల్రెడ్డి, ఉప సర్పంచ్ వడ్డే వెంకటయ్య, కుల్కచర్ల సొసైటీ వైస్ చైర్మన్ ఎల్పటి అశోక్ కుమార్, చౌడపూర్ గౌడ సంఘం నాయకులు, బండవెల్లికిచెర్ల సర్పంచ్ సీనయ్య గౌడ సంఘం నాయకులు, షాబాద్ శ్రీనివాస్, పసుల మల్లయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గాది రాములు, మాజీ ఎంపీటీసీ మాలే రఘు, గుండుమల్ల ఆనంద్, ఏంకంటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఐవీ, టీబీపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

గండిపేట(క్రైమ్ మిర్రర్): మన్సూరాబాద్ యూపీహెచ్‌సీలో హెచ్ఐవీ, టీబీ నియంత్రణ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ స్వర్ణకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో హెచ్ఐవీ, టీబీ వ్యాధులపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ స్వర్ణకుమారి మాట్లాడుతూ.. హెచ్ఐవీ, టీబీ వ్యాధులపై ప్రజల్లో అపోహలు తొలగించి, వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్సపై అవగాహన పెంచాలని సూచించారు. ఇందుకోసం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వ్యాధుల నియంత్రణకు మరింత సమర్థవంతంగా చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పాపారావు, డీటీసీఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డీపీఎస్ శ్రీనివాస్, డీపీపీఎం విల్లోసన్, విజయ్‌కుమార్, వివిధ హెచ్ఐవీ ఎన్‌జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** నేలకొండపల్లి మండల కేంద్రంలో జై గౌడ మండల కమిటీ అధ్యక్షులు కాసాని సతీష్ గౌడ్ కార్యదర్శు బొమ్మగాని పుల్లయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క 376వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ యొక్క కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారులు కాసాని నాగేశ్వరావు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం మొగలాలు నిర్బంధ పరిపాలనలో ఉన్న కాలంలో మొగలల ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతంలోని భూస్వాములు జమీందారులు జాగీదారులు ప్రజలపై వివిధ పేర్లతో పన్నులు వేస్తూ వారిని అనేక రకాల ఇబ్బందులకు కష్టాలకు అనిసివేతలకు గురి చేస్తున్న పాలకులను చూసి పాలకులు ప్రజలను వేధిస్తున్న వేధింపులకు వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్వయంగా గ్రామీణ ప్రాంతాలలోని బహుజన నిమ్న కులాల వారిని చేరదీసి వారితో ఒక సైన్యమును నిర్మించి వారికి యుద్ధం నైపుణ్యాలతో పాటు గేరెల్లా యుద్ద విద్యలను కూడా నేర్పి వారిలో ఆత్మ ధైర్యాన్ని నింపి వారిచేత ఆనాటి పాలకులైన మొగలల పైన గ్రామీణ ప్రాంతంలో ప్రజలను పన్నుల పేరుతో వివిధ రకాలుగా వేధిస్తున్న భూస్వాముల జమీందారుల జాగేదారుల పైన కూడా తిరుగుబాటు చేయించి ఖిల్లాసపూర్ కోట తో పాటు 12 కోటాలను నిర్మించడమే కాకుండా 12వేల సైన్యమును తయారుచేసి అంతిమంగా గోల్కొండ నవాబుపై యుద్ధమును ప్రకటించి గోల్కొండ కోటను జయించినాడని తెలిపినారు. ఈ విషయమును చూసిన మొఘలులు భూపాములతో జమీందారులతో కుమ్మక్కై వారితో అనేక కుట్రాలు చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను అంతం అందించిన తెలిపినారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క స్ఫూర్తితో ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీలు స్వతంత్రతను అలవర్చుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జక్రిపోతుల సత్యనారాయణ గౌడ్ బండి పుష్పలత పగిడికత్తుల ఈదయ్య పుట్ట సత్యనారాయణ గౌడ్ పగిడికత్తుల నాగేశ్వరావు తాత హనుమంతరావు గౌడ్ కాసాని లింగయ్య గౌడ్ మల్లారపు నరసింహారావు గౌడ్ ఎడవల్లి హుస్సేన్ గౌడ్ బొమ్మగాని మధు గౌడ్ పొన్నగాని రాం భాస్కర్ గౌడ్ మేకపోతుల సురేష్ గౌడ్ మేకపత్ర రోషయ్య గౌడ గుణగంటి రామ్మూర్తి గౌడ్ రాములన్న యాదవ్ కుమ్మరి కుంట్ల సైదులు గుండెపొంగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.